ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

TUESDAY 27TH JANUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 296 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 27 జనవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 296 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మేడారాన్ని సందర్శించిన మావోరీ తెగ ప్రతినిధులు

- గద్దెల ప్రాంగణంలో హాకా నృత్య ప్రదర్శన
- కళాకారులతో కలిసి నృత్యం చేసిన మంత్రి సీతక్క



➢ 2వ పేజిలో..

# అంబరాన్నంటిన గణతంత్ర వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము
- ఆకట్టుకున్న సైనిక శకట ప్రదర్శన
- ప్రత్యేక ఆకర్శణగా ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థలు
- ముఖ్య అతిథులుగా ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్‌డెర్ లేయెన్

న్యూఢిల్లీ,జనవరి26 అక్షరం న్యూస్)

దేశ రాజధాని ఢిల్లీలో గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు ప్రారంభమైంది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం తొలిసారి ఈ పరేడ్‌లో పాల్గొంది. ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక విభాగం కూడా ప్రదర్శనలిచ్చింది. దేశ అభివృద్ధి ప్రస్థానం, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సిందూర్‌లో వాడిన ప్రధాన ఆయుధ వ్యవస్థలు వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలను వీక్షించేందుకు వేలాది మంది విచ్చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన పరేడ్ భారత సైనిక శక్తి పాటవాన్ని ➢ మిగతా 2వ పేజిలో..



## ప్రత్యేక ఆకర్శణగా మోడీ తలపాగా

ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులాతో మోడీ ➢ 2వ పేజిలో..

పరేడ్ వివరాలను ఎప్పటికప్పుడు వివరిస్తూ కనిపించిన ప్రధాని



## ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ..


**ముర్ము, మోడీల సందేశం**

న్యూఢిల్లీ,జనవరి26 భారత 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో దేశ ➢ మిగతా 2వ పేజిలో..

## భారత్‌కు ప్రపంచ దేశాల శుభాకాంక్షలు

**చైనా, రష్యా, అమెరికా తదితర దేశాల సందేశాలు**

న్యూఢిల్లీ,జనవరి26 భారత 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షల సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. చైనా, రష్యా, అమెరికా, ఫ్రాన్స్, ఈయూ, ఇరాన్, నేపాల్, ఆస్ట్రేలియా, భూటాన్ మొదలైన దేశాల నుంచి సందేశాలు అందాయి. భారత్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకొంటామని ఈసందర్భంగా ఆయా దేశాధినేతలు, మంత్రులు పేర్కొన్నారు. 'భారత్ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. చైనా, ➢ మిగతా 2వ పేజిలో..



## స్టూడెంట్ రేవంత్!

- పుస్తకాలు చేతబట్టి హార్వర్డ్ యూనివర్సిటీ క్లాసులకు..
- '21వ శతాబ్దంలో నాయకత్వం' అంశంపై కోర్సు
- 30వ తేదీ దాకా క్లాసులు.. తొలి రోజు హాజరైన సీఎం
- ఉదయం 7 నుంచి సాయంత్రం 6 దాకా తరగతులు
- హార్వర్డ్ నుంచి సర్టిఫికెట్ అందుకోనున్న తొలి సీఎంగా రికార్డు..

2న రా(ష్టానికి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 26(అక్షరం న్యూస్)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తన కాలేజీ రోజులు గుర్తుకొచ్చి ఉంటాయి కావొచ్చు! కారణ ం.. ఆయన మళ్లీ కాలేజీ విద్యార్థిగా మారారు. అదీ అమెరికాలోని ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయం స్టూడెంట్‌గా! చక్కగా మెడలో ఐడీ కార్డు వేసుకొని.. పుస్తకా లు చేతబట్టి సోమవారం పొద్దుపొద్దున్నే భారీగా కురు స్తున్న మంచు మధ్య వణికించే చలిలో హార్వర్డ్ పరిధిలోని మసాచుసెట్స్‌లోని కెనడీ స్కూల్‌కు వెళ్లారు. అక్కడ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. అప్పట్లో ఫైన్ ఆర్ట్స్ విద్యార్థిగా మూడేళ్లపాటు హైదరాబాద్ జేఎన్‌టీయూలో తరగతులకు హాజరైన రేవంత్, ఇప్పుడు సీఎం దాలో రోజుల వ్యవధిలోనే హార్వర్డ్ నుంచి సర్టిఫికెట్ కోర్సు పూర్తిచేయనున్నారు. ఆ కొన్ని రోజుల్లోనే క్లాసులు విని.. ంవర్కులు రాసి, అసైన్‌మెంట్‌లు పూర్తిచేసి.. వాటిని క్లాసులో సమర్పించి ప్రఖ్యాత వర్సిటీ నుంచి సర్టిఫికెట్ అందుకోనున్నారు. వర్సిటీ నిర్వహించే "లీడర్‌షిప్ 21- సెంచరీ" అనే కోర్సుకు సంబంధించి కెనడీ స్కూల్ ప్రాంగణంలో క్లాసులు సోమవారం మొదలయ్యాయి. ఈ క్లాసులు 30వ తేదీ వరకు జరుగుతాయి. ఈ కోర్సు కోసం ఐదు ఖండాల నుంచి 20 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారు. వీరందరితో కలిసి సోమవారం మొదలైన క్లాసులకు రేవంత్ హాజరయ్యారు. సీఎం పదవిలో ➢ మిగతా 2వ పేజిలో..

# తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్

- మూడు ఎకనమిక్ జోన్లుగా రాష్ట్ర విభజన
- సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయింపు
- 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ
- ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందచేత
- గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ జిష్టుదేవ్ వర్మ



హైదరాబాద్,జనవరి26(అక్షరం న్యూస్)

భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఎగరవేశారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని.. ఈ డాక్యుమెంట్ హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని మూడు ఎకనమిక్ జోన్లుగా విభజించి, కీలక రంగాలకు ప్రత్యేకమైన జోన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయించినట్లు గవర్నర్ వెల్లడించారు. రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, గతేడాది బతుకమ్మ వేడుకలు గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాయని ➢ మిగతా 2వ పేజిలో..

## మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**హుస్నాబాద్‌లో జెండా ఊపి ప్రారంభించిన మంత్రి పొన్నాం**

సిద్దిపేట,జనవరి26 (అక్షరం న్యూస్)

తెలంగాణ కుంభమేళాగా పిలవబడే మేడారం సమ్మక్క -సారలమ్మ జాతరకు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బస్ స్టేషన్‌లో మేడారం స్పెషల్ బస్సులను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం ➢ మిగతా 2వ పేజిలో..

## స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని బిజెపి

- ఉపాధిలో గాంధీ పేరును తొలగించారు
- ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన ఘనత
- గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో పిసిసి చీఫ్

హైదరాబాద్,జనవరి26 : స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనని పెద్దలు 2014 నుంచి అధికారంలోకి వచ్చారని, వారు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మర్శించారు. హైదరాబాద్ ➢ మిగతా 2వ పేజిలో..

# ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ..

➢ మొదటి పేజీ తరువాయి

ప్రజలకు సందేశమిచ్చారు. 'మీ అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మీ జీవితం.. ఆనందం, శాంతి, భద్రత, సామరస్యంతో నిండి ఉంటుందని నేను గట్టిగా నమ్ముతున్నాను' అని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో ఒక సందేశం పోస్ట్ చేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా వికసిత్ భారత్‌ను నిర్మించాలనే మన సమష్టి సంకల్పంలో కొత్త శక్తిని, ఉత్సాహాన్ని అందించాలని ఆకాంక్షించారు మోదీ. గణతంత్ర దినోత్సవం మన స్వేచ్ఛ, రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలకు శక్తిమంతమైన చిహ్నమని ప్రధాని తెలిపారు. ఈ పండుగ దేశాన్ని కలిసి నిర్మించాలనే సంకల్పంతో ముందుకు సాగడానికి మనకు కొత్త శక్తిని, ప్రేరణను ఇస్తుందన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మన దేశవాసులందరికీ అనేకానేక శుభాకాంక్షలు. భారతదేశ గర్వం, కీర్తికి ప్రతీక అయిన ఈ జాతీయ పండుగ.. మీ అందరి జీవితాల్లో కొత్త శక్తిని, ఉత్సాహాన్ని నింపాలి. అభివృద్ధి చెందిన భారతదేశం కోసం సంకల్పం మరింత బలపడాలి' అని ఎక్స్ వేదికగా ప్రధాని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం ఎంతో స్ఫూర్తిదాయకమైనదని మోదీ అన్నారు. ఆమె ప్రసంగం ప్రతి పౌరుడు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, రాజ్యాంగ విలువలను రక్షించడానికి, ఇంకా అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి వారి నిబద్ధతను బలోపేతం చేయడానికి ప్రేరేపిస్తుందన్నారు.

# భారాత్‌కు ప్రపంచదేశాల శుభాకాంక్షలు

➢ మొదటి పేజీ తరువాయి

భారత్ ఎప్పటికీ మంచి పొరుగువారిగా,స్నేహితులుగా ఉంటాయి. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలను, సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని ఎదురుచూస్తున్నట్లు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సందేశమి÷-చారు. భారత ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్, ప్రపంచంలో పురాతన ప్రజాస్వామ్య దేశం యూఎస్‌ల మధ్య చరిత్రాత్మక సంబంధం కొనసాగుతోంది. రక్షణ, ఇంధనం వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో భారత్ అమెరికాల మధ్య సహకారం మంచి ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నాం. రాబోయే రోజుల్లో ఉమ్మడి లక్ష్యాలను ముందుకుతీసుకెళ్లేందుకు ఎదురుచూస్తున్నాం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. భారత ప్రజలకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు. న్యూదిల్లీ అంతర్జాతీయ అజెండాలోని కీలక సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా వ్యవహరిస్తోంది. భారత్‌తో ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విలువైనదిగా భావిస్తున్నాం. మా ఉమ్మడి ప్రయత్నాల ద్వారా బహుళ రంగాలలో నిర్మాణాత్మక, ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ తెలిపారు. భారతీయులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. గతంలో భారత్‌లో గణతంత్ర వేడుకల్లో పాల్గొనడం ఎంతో విలువైన జ్ఞాపకం. భారత్, ఫ్రాన్స్‌ల బంధాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు ఫిబ్రవరిలో కలుద్దాం అంటూ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ సందేశం వెలువరించారు. భారతీయులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ఈ ఏడాది గణతంత్ర వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొనడం ఆనందంగా ఉంది. భారత్-ఐరోపా యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే దిశగా పయనిస్తున్నాం. ఐరోపా యూనియన్‌తో భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత ముందుకువెళ్లాలని కోరుకుంటున్నాం యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లెయెన్ తెలిపారు.

# స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని బిజెపి

➢ మొదటి పేజీ తరువాయి

గాంధీభవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ పేరును తొలగించాలని మన్రేగా పథకాన్ని రద్దు చేస్తున్నారని.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రాలు కనిపిస్తాయని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. 2014 వరకు యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను తొలగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని, లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నారని, కులాలు- మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మహేష్ గౌడ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఆర్థిక విధ్వంసం జరిగిందని... సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కుల సర్వేతో యావత్ రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. కులగణన బిల్లులను బీజేపీ అడ్డుకుంటోందని, బీజేపీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని టీపీసీసీ చీఫ్ కోరారు. మహాత్ముడి ఆధ్వర్యంలో స్వాతంత్య్ర పోరాటం విజయవంతమైందని, ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాశారన్నారు. మహాత్మా గాంధీ కలలు నెరవేర్చే దూరదృష్టి ఉన్న వ్యక్తి నెహ్రూ అని ప్రశంసించారు. ఐరన్ లేడీ ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ దేశానికి గట్టి పునాదులు వేశారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డాక్టర్ అజారుద్దీన్, షబ్బీర్ అలీ సహా వీహెచ్, దానం నాగేందర్, సంపత్, కోదండరాం, బెల్లయ్య నాయక్, చిన్నారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చైనా మాంజాకు మరోకు బలి

కూకట్‌పల్లి వద్ద మెడకు చుట్టుకుని బాలిక మృతి

హైదరాబాద్,జనవరి26 కూకట్‌పల్లిలో నిషేధిత చైనా మాంజా ఒక నిండు ప్రాణాన్ని బలిగొంది. సంగారెడ్డి జిల్లా కాజీపల్లికి చెందిన తండ్రి తన ఇద్దరు కుమార్తెలతో కలిసి బైక్‌పై కూకట్‌పల్లికి వస్తుండగా, వివేకానందనగర్ జాతీయ రహదారి వద్ద గాలిపటం చైనా మాంజా ఐదేళ్ల చిన్నారి నిష్విక ఆదిత్య మెడకు బలంగా చుట్టుకుంది. ఒక్కసారిగా చిన్నారి కేకలు వేయడంతో తండ్రి బైక్ ఆపి చూసేసరికి, మాంజా కోసుకుపోవడంతో మెడ భాగం నుంచి తీవ్ర రక్తస్రావం జరిగింది. వెంటనే బాధితుడిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. కళ్ల ముందే కూతురు ప్రాణాలు కోల్పోవడంతో ఆ తండ్రి రోదనలు మిన్నంటాయి. ఈ హృదయ విదారక ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిషేధం ఉన్నప్పటికీ చైనా మాంజా విక్రయిస్తున్న వారిపై దర్యాప్తు ప్రారంభించారు. ప్రభుత్వ హెచ్చరికలను బేఖాతరు చేస్తూ ఇలాంటి ప్రమాదకర దారాలను వాడటం వల్ల సామాన్యుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రత్యేక ఆకర్షణగా మోడీ తలపాగా

- ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులాతో మోడీ
- పరేడ్ వివరాలను ఎప్పటికప్పడు వివరిస్తూ కనిపించిన ప్రధాని

న్యూఢిల్లీ,జనవరి26 దేశంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ధరించిన తలపాగా అందరి దృష్టిని ఆకర్షించింది. అలాగే ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ భారతీయత ఉట్టిపడేలా డ్రెస్ ధరించారు. అయితే మరో అరుదైన దృశ్యం ఆవిష్కృతమయ్యింది. ఉర్సులాకు ప్రధాని మోడీ పరేడు వివరాలను ఎప్పటికప్పుడు వివరించారు. మోడీ వివరాలను ఆమె ఆసక్తిగా విన్నారు. ఇకపోతే ప్రధాని మోదీ ప్రకాశవంతమైన ఎరుపు, పసుపు, ఉదా, ఆకుపచ్చ రంగులు కలగలిసిన తలపాగాను ధరించారు. జరీతో నేసిన బంగారు రంగు మోటిఫ్‌లతో అది ఆకర్షణీయంగా కనిపించింది. ఈ రాజస్థానీ సంప్రదాయ తలపాగా.. పండగ వాతావరణాన్ని ప్రతిబింబించింది. అందులోని ఎరుపు.. అభిరుచి, ఉత్సుకత, ధైర్యసాహసాలకు నిదర్శనంగా చెప్తారు. అలాగే ముదురునీలం, తెలుపు రంగుల్లో ఉన్న కుర్తా పైజామా ధరించారు. పైన లేత నీలంలో ఉన్న జాకెట్ వేసుకున్నారు. మరోవైపు ఉర్సులా.. మెరూన్ రంగులో గోల్డ్ డిజైన్ చేసిన డ్రెస్ ధరించారు. ఈ వస్త్రధారణతో ఈ వేడుక కు తగ్గట్టుగా ఆమెలో భారతీయ సంప్రదాయం ఉట్టిపడింది. ఆమె సాధారణంగా ధరించే ప్యాంట్‌సూట్స్‌కు భిన్నంగా ఈ దుస్తులు వేసుకున్నారు. ఐరోపా సమాఖ్యకు ఉర్సులా తొలి మహిళా అధ్యక్షురాలు. 2019లో తొలిసారి బాధ్యతలు చేపట్టిన ఆమె.. 2024లో రెండోసారి ఎన్నికయ్యారు. 2029 వరకు ఆ బాధ్యతల్లో కొనసాగుతారు. అంతకుముందు ఆమె 2005 నుంచి 2019 వరకు జర్మనీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె ఇండియా-ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. మరోవైపు, భారత్-ఐరోపా యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయి. ఈ పర్యటనలో ఆ ఒప్పందం జరిగే అవకాశం ఉంది.

# తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్

➢ మొదటి పేజీ తరువాయి

ఆయన పేర్కొన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు, ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందజేశామని గవర్నర్ తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. భూ వివాదాలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం తీసుకొచ్చామని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గ్రూప్-1, 2, 3 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన తెలిపారు. ఐటిఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చి, తెలంగాణను గ్లోబల్ స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని గవర్నర్ పేర్కొన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని గవర్నర్ తెలిపారు. బ్యాంకుల ద్వారా మహిళలకు రూ.40 వేల కోట్లు సమకూర్చామని, మహిళలను పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ అ÷-దదె బస్సులకు ఓనర్లుగా చేశామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం.. 27 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం చేపట్టిందని గవర్నర్ తెలిపారు. తెలంగాణలో 1.30 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో 3.35 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హిల్ట్ పాలసీతో కాలుష్య పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తామని గవర్నర్ వెల్లడించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. అమెరికా పర్యటనలో ఉండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరుకాలేదు. సీఎం రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే సందర్భంగా తెలంగాణ ప్రజలకు సోషల్ మీడియా ద్వారా సందేశమిచ్చారు. రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఈ రోజును భారతదేశ చరిత్రలో ముఖ్యమైన సందర్భంగా సీఎం అభివర్ణించారు.

# మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

➢ మొదటి పేజీ తరువాయి

తీసుకుంటున్న పలు కీలక నిర్ణయాలను ఆయన వెల్లడించారు. జాతరకు వెళ్లే భక్తులకు ఎక్కడా రవాణా ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4000 ఆర్టీసీ బస్సులను కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఒక్క హుస్నాబాద్ డిపో నుండే మేడారానికి 50 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రయాణికుల రద్దీని బట్టి బస్సుల సంఖ్యను పెంచడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని, ఎవరూ ఇబ్బంది పడకుండా గమ్యస్థానాలకు చేరుకోవాలని మంత్రి సూచించారు. ఆర్టీసీ బస్సు ప్రయాణం అత్యంత సురక్షితమైనదని, ప్రైవేట్ వాహనాల కంటే ఆర్టీసీ బస్సులకు ఒక ప్రత్యేక సౌకర్యం ఉందని మంత్రి వివరించారు. భక్తులు నడక సాగించే అవసరం లేకుండా, నేరుగా అమ్మవార్ల గద్దెల వరకు వెళ్లగలిగే రవాణా సౌకర్యం కేవలం ప్రభుత్వ బస్సులకే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేట్ వాహనాలలో రద్దీ , ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు ప్రజలు ఆర్టీసీని ఎంచుకోవాలని కోరారు. జాతరలో లక్షలాది మంది భక్తులు పాల్గొనే క్రమంలో చిన్న పిల్లలు తప్పిపోయే ప్రమాదం ఉంటుంది. దీనిని నివారించేందుకు పోలీస్ శాఖ , ఆర్టీసీ సంయుక్తంగా ఒక వినూత్న చర్య చేపట్టాయి. జాతరకు వచ్చే ప్రతి చిన్న బిడ్డ చేతికి పేరు , తల్లిదండ్రుల ఫోన్ నంబర్ నమోదు చేసిన ఒక ప్రత్యేక బ్యాండ్‌ను కడతారు. ఒకవేళ రద్దీలో పిల్లలు తప్పిపోయినా, ఈ బ్యాండ్ ఆధారంగా వారిని వెంటనే తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి వీలవుతుంది. ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని మంత్రి సూచించారు. హుస్నాబాద్ నుండి ప్రారంభమైన ఈ బస్సు సర్వీసులు జాతర ముగిసే వరకు నిరంతరాయంగా అందుబాటులో ఉంటాయని, పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా ఇచ్చారు.




# మేడారాన్ని సందర్శించిన మావోరి తెగ ప్రతినిధులు

- గద్దెల ప్రాంగణంలో హాకా నృత్య ప్రదర్శన
- కళాకారులతో కలిసి నృత్యం చేసిన మంత్రి సీతక్క

ములుగు,జనవరి26 ప్రపంచ ప్రఖ్యాత శ్రీ సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా సోమవారం న్యూజిలాండ్‌కు చెందిన మావోరి తెగ ప్రతినిధులు మేడారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మేడారం గద్దెల ప్రాంగణంలో మావోరి తెగ వారి సంప్రదాయ నృత్యమైన 'హాకా' నృత్యాన్ని వారు ప్రదర్శించారు. హాకా నృత్యం అనేది మావోరి తెగలో యుద్ధానికి సిద్ధమయ్యే సమయంలో తమ సైనికుల్లో ఉత్సాహం నింపేందుకు, శత్రువుల్లో భయాన్ని కలిగించే విధంగా చేసే సంప్రదాయ నృత్యంగా ప్రసిద్ధి చెందింది. ఈ నృత్యంలో ముఖభావాలు, శరీర చలనలు అత్యంత ప్రభావవంతంగా ఉంటాయి. తెలంగాణ?న్యూజిలాండ్ సాంస్కృతిక మార్పిడి కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మావోరి తెగ ప్రతినిధులు మేడారం మహాజాతరను సందర్శించారు. హాకా నృత్య ప్రదర్శన సందర్భంగా మంత్రి సీతక్క స్వయంగా కళాకారులతో కలిసి నృత్యం చేసి వారి ఉత్సాహాన్ని పెంచారు. సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఆదివాసీ సంస్కృతికి దేశ సరిహద్దులు, భాషలు అడ్డుకావని, ప్రపంచంలోని ఎక్కడైనా ఆదివాసీలు అడవి, ప్రకృతి మీదే ఆధారపడి జీవనం సాగిస్తారని అన్నారు. ఆదివాసీ జీవన విధానం, విశ్వాసాలు ప్రపంచవ్యాప్తంగా ఒకే తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆమె పేర్కొన్నారు. అనంతరం మావోరి తెగ ప్రతినిధులను గద్దల వద్దకు తీసుకెళ్లి వన దేవతల దర్శనం చేయించారు. సమ్మక్క?సారలమ్మ వన దేవతల వైభవం, చరిత్రను మంత్రి సీతక్క స్వయంగా వారికి వివరించారు. బంగారం, వన దేవతల ప్రసాదాన్ని అందజేసి మావోరి తెగ ప్రతినిధులను సన్మానించారు.

## అంబరాన్నంటిన గణతంత్ర వేడుకులు

➢ మొదటి పేజీ తరువాయి

సగర్వంగా చాటిచెప్పింది. ఆపరేషన్ సిందూర్‌లో వాడిన పలు ఆయుధ వ్యవస్థలను సైనిక దళాలు కర్తవ్యపథ్ వేదికగా అచ్చెరువొందేలా ప్రదర్శించాయి. ఈ కవాతులో తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో నిర్వహించిన కవాతు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యుద్ధ క్షేత్రంలో సైన్యాల మోహరింపును పోలినట్టు పరేడ్ నిర్వహించడం అతిథులు ఆశ్చర్యపోయేలా చేసింది. ఈ పరేడ్‌లో త్రివిధ దళాలకు చెందిన 6,050 సైనికులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో సాగిన ఆయుధ ప్రదర్శన భారత సైనిక పాటవాన్ని జగద్విదితం చేసింది. ఈ వేడుకల సందర్భంగా నాలుగు ఎమ్‌ఐ-17 హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకగా నిలిచిన ఆకాశ్ ఆయుధ వ్యవస్థ, బ్రహ్మోస్ క్షిపణి ప్రదర్శన, 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగలిగే సూర్యాస్త్ర రాకెట్ లాంఛర్ అతిథులను ఆకట్టుకున్నాయి. అర్జున్ యుద్ధ ట్యాంకు ప్రదర్శన కూడా ప్రత్యేక అట్రాక్షన్‌గా నిలిచింది. భారత్‌కు అత్యంత కీలకంగా మారిన ఎస్-400 క్షిపణి నిరోధక వ్యవస్థను కూడా ప్రదర్శించారు. అపాచీ, ప్రచండ్ హెలికాప్టర్లు, వివిధ యుద్ధ విమానాల గగనతల విన్యాసాలు మెప్పించాయి. డ్రోన్ ప్రదర్శన కూడా పరేడ్‌లో జనాలను అమితంగా ఆకట్టుకుంది. ఈ కవాతులో కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్ కూడా మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సైనిక కవాతుతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు, కళా ప్రదర్శనలు దేశ సాంస్కృతిక వైవిధ్యతను చాటాయి. కేంద్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన 30 శకటాలు దేశ ఖ్యాతిని ఇనుడింపచేశాయి. ఈ వేడుకల్లో దేశం నలుమూలల నుంచి సుమారు 10 వేల మంది అతిథులు పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు.

# స్టూడెంట్ రేవంత్!

➢ మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ జేఎన్‌టీయూలో తరగతులకు హాజరైన రేవంత్, ఇప్పుడు సీఎం దాలో రోజుల వ్యవధిలోనే హార్వర్డ్ నుంచి సర్టిఫికెట్ కోర్సు పూర్తిచేయనున్నారు. ఆ కొన్ని రోజుల్లోనే క్లాసులు విని.. ంవర్కులు రాసి, అసైన్‌మెంట్‌లు పూర్తిచేసి.. వాటిని క్లాసులో సమర్పించి ప్రఖ్యాత వర్సిటీ నుంచి సర్టిఫికెట్ అందుకోనున్నారు. వర్సిటీ నిర్వహించే “లీడర్‌షిప్ 21- సెంచరీ” అనే కోర్సుకు సంబంధించి కెనడీ స్కూల్ ప్రాంగణంలో క్లాసులు సోమవారం మొదలయ్యాయి. ఈ క్లాసులు 30వ తేదీ వరకు జరుగుతాయి. ఈ కోర్సు కోసం ఐదు ఖండాల నుంచి 20 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారు. వీరందరితో కలిసి సోమవారం మొదలైన క్లాసులకు రేవంత్ హాజరయ్యారు. సీఎం పదవిలో కొనసాగుతూ హార్వర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఒక కోర్సు సర్టిఫికెట్ అందుకున్న సీఎంగా రేవంత్ రికార్డు సృష్టించనున్నారు. తొలిరోజు పరిచయ కార్యక్రమాల అనంతరం కోర్సులో భాగంగా “అ ధికార విశ్లేషణ.. నాయకత్వం” అంశంపై తొలిసెషన్ ప్రారంభమైంది. ఉదయం ఏడింటికే మొదలైన తరగతులు సాయంత్రం ఆరింటిదాకా కొనసాగాయి. కేస్ అనాలసిస్ సహా వివిధ అంశాలపై తరగతులు, కన్సల్టేటివ్ గ్రూప్‌వర్క్ వంటి కార్యక్రమాల్లో ప్రతినిధులు పాల్గొన్నారు. కోర్సులో భాగంగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలు, కాలాలు, తరాలనుంచి కేస్ స్టడీలను విశ్లేషించి, పరిష్కారాలు రూపొందించి తరగతిలో సమర్పిస్తారు. ఆ తర్వాతే కోర్సు ముగుస్తుంది. ఆపై.. యూనివర్శిటీ నుంచి సీఎం రేవంత్ సర్టిఫికెట్ పొందనున్నారు. అనంతరం ఆయన అమెరికా నుంచి తిరుగు ప్రయాణమవుతారు. ఫిబ్రవరి 2న ఆయన హైదరాబాద్ చేరుకుంటారు. కాగా క్లిష్టమైన పరిస్థితుల్లో ఎలాంటి నాయకత్వ లక్షణాలు ప్రదర్శించాలి? అనిశ్చిత పరిస్థితులను, అనుకోని మార్పులను ఎలా ఎదుర్కోవాలి? సంబంధించిన అంశాలు కోర్సులో ఉంటాయి. ఇది రాజకీయ నాయకులు, ప్రభుత్వ సీనియర్ అధికారులు, కార్పొరేట్ కంపెనీల సీఈవోలు, డైరెక్టర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ఉపయుక్తంగా ఉంటుంది.

### హార్వర్డ్ విశేషాలు..

హార్వర్డ్ యూనివర్శిటీ పరిధిలోని ప్రైవేటు ఐవీ లీగ్ పరిశోధన విశ్వవిద్యాలయం మసాచుసెట్స్‌లోని కేంబ్రిడ్జిలో ఉంది. దీనిని 1607లో స్థాపించారు. అంటే దాదాపు 418 ఏళ్ల చరిత్ర కలిగిన యూనివర్శిటీ ఇది. గత వందేళ్లలో దాదాపు 75 సార్లు ప్రపంచంలో నంబర్‌వన్ విశ్వవిద్యాలయంగా నిలిచింది. దీని పరిధిలో 14 కళాశాలలున్నాయి. బిజినెస్ (హెచ్‌బీఎస), లా (హచ్‌ఎల్‌ఎస), మెడికల్, గవర్నమెంట్, థియాలజీ శాస్త్రలకు విడి విడిగా కళాశాలలు ఉన్నాయి. కాగా కెనడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌ను 1936లో స్థాపించగా, 1966లో అధ్యక్షుడు కెనడీ పేరును పెట్టారు. స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌లో దాదాపు 100కు పైగా దేశాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ చదువుతున్నారు. కాగా ప్రస్తుతం బోస్టన్‌లో భారీ మంచు తుపాను (ఫెర్న్) కారణంగా రెండు అడుగులకు పైగా మంచు కురిసినట్లు సమాచారం. ఉష్ణోగ్రతలు మైనస్ 20 డిగ్రీలకు పడిపోయాయి.

## గణతంత్ర వేడుకలకు హాజరైన రాహుల్

న్యూఢిల్లీ,జనవరి26 లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ గణతంత్ర వేడుకలకు హాజరయ్యారు. ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో నిర్వహించిన వేడుకలకు హాజరయ్యారు. గతేడాది ఆగస్టు 15న స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు హాజరు కాకపోవడంతో విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సోమవారం జరిగిన రిపబ్లిక్ డే వేడుకుల్లో పాల్గొన్నారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా పక్కనే రాహుల్ గాంధీ నిలబడి పరేడ్‌ను వీక్షించారు. తెల్లటి టీ-షర్ట్ ధరించిన రాహుల్ గాంధీ కవాతును నిశితంగా గమనిస్తూ కనిపించారు. ఇక ఈ వేడుకలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అధ్యక్షురాలు ద్రౌపది ముర్ము, యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వెండెర్ లేయన్, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో డికోస్టా హాజరయ్యారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా పలువురు కేంద్ర మంత్రులు, విఐపీలు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఇక కవాతులో 17 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే 30 శకటాలు. 13 మంత్రిత్వ శాఖలు ప్రదర్శించబడ్డాయి. పాత్ ఆఫ్ డ్యూటీలోని సందర్శకుల గ్యాలరీలకు గంగా, యమునా, కృష్ణ, నర్మద, పెరియార్ వంటి భారతదేశ నదుల పేర్లు పెట్టారు. ఆపరేషన్ సిందూర్‌లో తన పరాక్రమాన్ని ప్రదర్శించిన రాఫెల్‌ను గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కూడా ప్రదర్శించారు.

## ఓదెల ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



ఓదెల/పెద్దపల్లి జనవరి 26(అక్షరం న్యూస్)

ఓదెల మండల ప్రెస్ క్లబ్ భవనంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మారం తిరుపతిరెడ్డి ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మనమంతా ఎంతో గర్వంగా జరుపుకునే రోజు రిపబ్లిక్ డే అని 1950 జనవరి 26న మన దేశానికి రాజ్యాంగం ఈ రాజ్యాంగం బాధ్యతలు నేర్పిందని మన దేశం భాషలు మతాలు వేరైనా ఒకే దేశ ఒకే భావం అనే ఐక్యతను చూపిస్తుంది అన్నారు మన స్వేచ్ఛ కోసం పోరాడిన మహానుభావులను ఈరోజు మనం స్మరించుకోవాలని అన్నారు మన దేశాన్ని మరింత గొప్పదిగా చేయాలంటే మనం నిజాయితీగా క్రమశిక్షణతో దేశభక్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి తో పాటు ఇరుకుల వీరేశం మహ్మద్ షబ్బీర్ సల్పాల ప్రశాంత్ రాచర్ల తిరుపతి డాక్టర్ శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## యూనియన్ అధ్యక్షుడుగా సొల్లు రంజిత్



ఓదెల/ పెద్దపల్లి జనవరి 26(అక్షరం న్యూస్)

ఓదెల మండలం లోని పోత్కపల్లి మారుతి ఆటో యూనియన్ సభ్యుల. సమావేశం లో నూతన అధ్యక్షుడుగా సొల్లు రంజిత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అదేవిధంగా ఉపాధ్యక్షుడిగా ఎండి యూసుఫ్ ప్రధాన కార్యదర్శిగా ఏండి మోహిన్. సెక్రటరీగా ఆనం సతీష్ సంయుక్త కార్యదర్శిగా ఎండి యాకూబ్ పాషా ప్రధాన కార్యదర్శిగా నిమ్మల సదానందమును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సందర్భంగా అధ్యక్షుడు సొల్లు రంజిత్ మాట్లాడుతూ నా ఎన్నికలు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు అదేవిధంగా ఆటో కార్మికుల సమస్యల కోసం ముందుండి పరిష్కరిస్తారని నన్ను అధ్యక్షుడిగా ఎన్నుకొని నా మీద పెద్ద బాధ్యత పెట్టారని ఆ బాధ్యతను నిర్విఘ్నంగా నిర్వహిస్తూ యూనియన్ అభివృద్ధికి ఆటో కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఎప్పటికప్పుడు వెన్నంటి ఉండి సమస్యలను పరిష్కరిం అయ్యేవిధంగా నా వంతు కృషి చేస్తానని అన్నారు కార్యక్రమంలో అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు తో పాటు యూనియన్ నాయకులు పాల్గొన్నారు

## చొప్పదండి పట్టణం లో వెలిగిన సెంట్రల్ లైంటింగ్ లైట్లు

- బస్ స్టేషన్ నుంచి గుమ్లాపూర్ చౌరస్తా వరకు
- ఇంకా బిగించని సెంట్రల్ లైంటింగ్ పోల్స్
- కానీ ఈయొక్క సెంట్రల్ లైటింగ్ డివైడర్ పనులలో రెండు వైపులా - - అదనపు రోడ్డు విస్తరణ పనులు మాత్రం ఇంకా పూర్తి కాలేదు



చొప్పదండి /కరీంనగర్,జనవరి 26 (అక్షరం న్యూస్ )

సెంట్రల్ లైంటింగ్ లైట్లు సోమవారం సాయంత్రం మొదటిసారిగా వెలిగాయి.

ఎంతో అట్టహాసంగా దాదాపు 2021 లో 33 కోట్లతో పనులు ప్రారంభం అయిన చొప్పదండి పట్టణ సెంట్రల్ లైటింగ్ డివైడర్ పనులు నత్తనడకన నడిచినాయి. గత బీర్ఎస్ ప్రభుత్వం లో పనులు ప్రారంభం అయి పనులలో జాప్యం వలన అయిదు సంవత్సరాలనుండి ఈయొక్క పనులు కొనసాగుతూనే వున్నాయి. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో 33 కోట్ల రూపాయలతో చేపట్టిన ఈ పనులు వివిధ రకాల కారణాలు బిల్లుల మంజూరులో జాప్యం డ్రైనేజి నిర్మాణం లో ఇబ్బందుల వలన ఇన్ని రోజులు జాప్యం అయింది.అయితే 2023 లో రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వము రావటము,అలాగే చొప్పదండి లో ఎమ్మెల్యే గా మేడిపల్లి సత్యం గెలవడం తో ఈయొక్క పనులు ఎందుకు జాప్యం అవుతున్నాయో తెల్సుకుని పెండింగ్ బిల్లులను మంజూరు చేయించి పనులు మళ్ళీ ప్రారంభించినారు. సోమవారం రోజున ఈయొక్క సెంట్రల్ లైటింగ్ లైట్లను ప్రారంభంచారు.కానీ ఈయొక్క సెంట్రల్ లైటింగ్ డివైడర్ పనులలో రెండు వైపులా అదనపు రోడ్డు విస్తరణ పనులు మాత్రం ఇంకా పూర్తి కాలేదు.



## వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



- జాతీయ జెండాను ఆవిష్కరించిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్.







వరంగల్ జిల్లా/ జనవరి 26/ అక్షరం న్యూస్ –:

భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ భవన్లో జెండా ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలను భారతదేశ నలుమూలల ఘనంగా జరుపుకోవడం జరిగింది అని గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, మాజీ మంత్రి ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, యువజన విభాగ అధ్యక్షులు కొరవి పరమేష్, కరాటే ప్రభాకర్, కోదాటి అనిల్, ఆర్ ఎల్ రవి కుద్దుస్. కమాలుద్దీన్ కూచన రవి జావీద్ అమృతరావ్ పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అయుబ్ మాట్లాడుతూ భారతదేశం యొక్క రాజ్యాంగం ప్రపంచ దేశాలలో చాలా గొప్పది అని అన్నారు. ఈ అన్నారు. భారతదేశ రాజ్యాంగం వల్ల ప్రపంచంలో భారతదేశం నేడు అగ్ర భాగాన నిలబడడమే కాకుండా ప్రపంచానికి మార్గదర్శకంగా ఉండడం శుభపరిణామం అని రానున్న రోజుల్లో ప్రపంచ దేశాలు కూడా భారతదేశ రాజ్యాంగాన్ని అనుసరించి అమలులో తీసుకొచ్చే ప్రయత్నం జరుగుతోంది అని జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ అన్నారు.

## వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి





- సుమారు రూ.294 కోట్లతో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, సబ్ జైలు, స్పోర్ట్స్ స్టేడియం మరియు మున్సిపల్ రోడ్లతో సహా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.

వరంగల్ జిల్లా / వర్ధన్నపేట / జనవరి 26 /అక్షరం న్యూస్ –;

వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ.294 కోట్లతో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, సబ్ జైలు, స్పోర్ట్స్ స్టేడియం మరియు మున్సిపల్ రోడ్లతో సహా పలు అభివృద్ధి పనులకు ఎంపీ కడియం కావ్య , శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం స్థానిక శాసనసభ్యులు కేఆర్ నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొనడం జరిగింది. గత ప్రభుత్వం కోళ్ల ఫారం, మూతపడిన రైస్ మిల్ లలో రెసిడెన్షియల్ స్కూల్స్ ను నిర్వహిస్తే విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. అందుకే అందరికీ మెరుగైన విద్యను అందించాలన్న గొప్ప సంకల్పంతో ప్రతి నియోజకవర్గానికి రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ లను శరవేగంగా కట్టించడం జరుగుతుంది అని అన్నారు.పదేండ్లు దొర పోకడలతో పేదలను అనేక ఇబ్బందులు పెట్టిన బిఆర్ఎస్ నేతలు ఒంటినిండా విషయం నింపుకొని అధికారంలోకి ఎప్పుడు రావాలనే తాపత్రయ పడుతున్నారు అని అధికారం పోయిన తర్వాత ఇప్పుడు అచ్చోసిన ఆంబోతులాగా రోడ్ల వెంట తిరుగుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, ప్రజాప్రభుత్వాన్ని నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. అది వారి సంస్కారానికి వదిలేస్తున్నాం అన్నారు.నాడు అధికార అహంకారంతో ఫోన్ టాపింగ్, కాళేశ్వరం అవినీతి, పవర్ పర్చేజ్, ఈ రేస్ కార్ లాంటి అనేక అవినీతి బాగోతాలు చేశారు అని



తాగినోడు కడతాడు తాళ్ల పన్ను అన్నట్లు, తప్పులు ఎవరైతే చేశారో వారు తప్పకుండా శిక్షకు అర్హులే. దీంట్లో వందకు వంద శాతం వాళ్ళు ముందే ఉంటారు అని మంత్రి అన్నారు.వర్ధన్నపేట మున్సిపాలిటీని నందనవనంగా తీర్చిదిద్దడంలో శాసనసభ్యులు నిరంతర కృషి చేస్తున్నారు అని కొనియాడారు రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సైనికులు, కాంగ్రెస్ జెండాలు భుజాన మోసే అందరూ 12 డివిజన్ల లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించడం జరిగింది.

## మువ్వన్నెల రెపరెపలు



కరీంనగర్/చిగురుమామిడి/జనవరి 26 (అక్షరం న్యూస్)

చిగురు మామిడి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో విద్యాసంస్థలు, గ్రామ పంచాయతీల్లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో తాహశీల్దార్ రమేష్, ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఎంపీడీవో ఖాజామైనోద్దీన్, పోలీస్ స్టేషన్ ఆవరణంలో సబ్ ఇన్స్పెక్టర్ పృధ్వీధర్ గౌడ్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) జనవరి 26:

మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో గార్లపాటి శ్రీనివాసులు, తహసీల్దార్ కార్యాలయంలో ఇన్చార్జీ తహసీల్దార్ షాకిర్ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ డి.నరేష్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎవో కరుణాకర్, వాసవి క్లబ్, వనిత క్లబ్ రఘునాథపల్లి స్టేషన్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు అనంతరం వాసవి క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలోస్థానిక హైస్కూల్లో విద్యార్థులకు ప్లేట్లు, వాటర్ బాటిల్స్ అందించారు.

# పల్లె దావఖాన వద్ద ఎగరని జెండా



కరీంనగర్ /చిగురుమామిడి /జనవరి 26 ( అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి పల్లె దావఖానా ప్రభుత్వ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేయలేదు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేయాలని ప్రభుత్వం ఆదేశించిన అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదు. పల్లె దావఖానా లో ఒక డాక్టర్ తో పాటు, ఐదుగురు సిబ్బంది పనిచేస్తున్న కార్యాలయంలో జాతీయ జెండాలు ఎగరవేయకపోవడం ఏంటి అని పలువురు గ్రామ పెద్దలు ప్రశ్నిస్తున్నారు. ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై ప్రభుత్వం శాఖపరమైన చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఇరుముడితో రవితేజ కొత్త మూవీ



మాస్ మహారాజ్ రవితేజ కెరీర్ గత కొన్నేళ్లుగా ఆశించిన స్థాయిలో సాగడం లేదు. వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ, ప్రేక్షకుల్లో ఆ సినిమాలు పూర్తి సంతృప్తిని కలిగించలేకపోయాయి. మాస్ ఇమేజ్‌కు కాస్త విరామం ఇచ్చి, క్లాస్ టచ్‌తో చేసిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' కూడా సంక్రాంతి బరిలో పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. దీంతో రవితేజ తదుపరి ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ క్రమంలోనే ఆయన దర్శకుడు శివ నిర్వాణతో చేతులు కలిపారు. ఈ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఇరుముడి'. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా నుంచి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. అయ్యప్ప స్వామి మాలధారణలో రవితేజ కనిపించిన లుక్ సోషల్ మీడియాలో మంచి స్పందన తెచ్చుకుంది. పోస్టర్ చూసిన వెంటనే ఒక డివోషనల్ ఫీల్, పాజిటివ్ వైబ్స్ కలుగుతున్నాయన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయ్యప్ప మాలధారణలో ఇరుముడికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యతను ఈ సినిమాలో ఎమోషనల్‌గా, డీప్‌గా చూపించబోతున్నారని సమాచారం. సెన్సిటివ్, క్లాస్ కథనాలతో పేరు తెచ్చుకున్న శివ నిర్వాణ ఈసారి డివోషనల్ టచ్‌తో కథను తెరకెక్కిస్తుండటంతో అంచనాలు మరింత పెరిగాయి. మాస్‌కు భిన్నంగా, కంటెంట్ ఓరియెంటెడ్ సినిమా ద్వారా రవితేజ కొత్త ఇమేజ్‌ను ఆవిష్కరించబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రానికి జీ.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. 'ఇరుముడి' రవితేజ కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ అవుతుందా అన్నది అభిమానుల్లోనూ ఆసక్తి పెరుగుతోంది.

## తరుణ్ భాస్కర్ ఓం శాంతి శాంతి శాంతిః

తనపై పెత్తనం చెలాయించే భర్తకి ఓ భార్య ఎలా బుద్ధి చెప్పింది.. అతడి అహం కారాన్ని ఎలా అణిచింది అనే నేపథ్యంలో సాగే కథ 'ఓం శాంతి శాంతి శాంతిః'. తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా జంటగా నటించిన ఈ సినిమాని ఏఆర్ సజీవ్ తెరకెక్కించారు. ఎస్ ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ సంస్థలు నిర్మించాయి. బ్రహ్మాజీ, సురభి ప్రభావతి తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. జనవరి 30న థియేటర్లలోకి రానుంది.

## వైభవ్ సూర్యవంశీపై యువీ బోల్డ్ ప్రిడిక్షన్

కేవలం 14 ఏళ్ల వయసులోనే తన బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్‌ను ఆశ్చర్యపరిచిన యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ పై టీమిండియా లెజెండ్ యువరాజ్ సింగ్ ప్రశంసల వర్షం కురిపించారు. ప్రస్తుతం జింబాబ్వే ఆతిథ్యమిస్తున్న యు19 వరల్డ్ కప్ 2026లో వైభవ్ అద్భుతంగా రాణిస్తున్నాడు. సూపర్ సిక్స్ దశలో భారత్.. జింబాబ్వే (జనవరి 27), పాకిస్థాన్ (ఫిబ్రవరి 1) జట్లతో తలపడనున్న నేపథ్యంలో ఐసీసీ సోషల్ మీడియాలో షేర్ చేసిన వీడియోలో యూవీ వైభవ్ గురించి తన అభిప్రాయాలను పంచుకున్నాడు. టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ సాధారణంగా ఎవరినీ అంత తొందరగా మెచ్చుకోడు. కానీ వైభవ్ సూర్యవంశీ ఆటతీరు చూశాక యువరాజ్ తనను తాను ఆపుకోలేకపోయారు. "వైభవ్ ఒక అసాధారణమైన టాలెంట్ పర్సన్. అతని ఆటలో నాకు బాగా నచ్చింది ఏమిటంటే.. భయం లేని తన సహజ సిద్ధమైన ధోరణి. నెట్స్‌లో వేగంగా వచ్చే బౌన్సర్లను అతను ఎదుర్కొంటున్న తీరు అద్భుతం. మెడ దగ్గరకు వచ్చే బంతులను కూడా హుక్ లేదా పుల్ షాట్లు ఆడటానికి అతను ఏమాత్రం సంకోచించడం లేదు. పెద్ద జట్లపై కూడా అతను ఇలాగే స్థిరంగా ఆడితే, భారత్‌కు ఒక గొప్ప ఆటగాడు దొరికినట్లే" అని యువరాజ్ సింగ్ ప్రశంసించారు. వైభవ్ సూర్యవంశీ ఇప్పటికే తన పేరిట అనేక రికార్డులను లిఖించుకున్నాడు. 2025 ఏప్రిల్‌లో కేవలం 14 ఏళ్ల వయసులోనే రాజస్థాన్ రాయల్స్ తరపున ఐపీఎల్ అరంగేట్రం చేసిన అతను, గుజరాత్ టైటాన్స్‌పై కేవలం 35 బంతుల్లోనే సెంచరీ బాది చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలో సెంచరీ చేసిన అత్యంత పిన్న వయస్కుడిగా, భారత్ తరపున అత్యంత వేగవంతమైన ఐపీఎల్ సెంచరీ చేసిన ప్లేయర్‌గా నిలిచాడు. ఆ సీజన్‌లో 252 పరుగులు చేసి సూపర్ స్ట్రైకర్ ఆఫ్ ది సీజన్ అవార్డును కూడా అందుకున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న యు19 వరల్డ్ కప్‌లో కూడా వైభవ్ తన జోరును కొనసాగిస్తున్నాడు. న్యూజిలాండ్‌తో జరిగిన గత మ్యాచ్‌లో కేవలం 23 బంతుల్లోనే 40 పరుగులు చేసి భారత్‌కు శుభారంభాన్ని ఇచ్చాడు. ఆయుష్ మాత్రే నేతృత్వంలోని భారత జట్టు ఇప్పుడు సూపర్ సిక్స్ దశలోకి అడుగుపెట్టింది. ఈ దశలో వైభవ్ బ్యాటింగ్ కీలకం కానుంది. కేవలం 14 ఏళ్లకే అటు ఐపీఎల్‌లో, ఇటు అంతర్జాతీయ వేదికలపై రికార్డుల వేట సాగిస్తున్న వైభవ్ గురించి యువరాజ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ..



- **ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే...**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 26/ వైరా (అక్షరం న్యూస్)

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరల ను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాజీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ చైర్మన్ బొర్ర రాజశేఖర్ పిసిసి కార్యదర్శి మహిళలకు చీరల పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ గురులింగం అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజా పాలనలో ఇందిరమ్మ రాజ్యంలో మహిళలను ధనవంతులు చేయాలని ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసినా. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం. ఇందిరమ్మ ఇళ్ల కూడా మహిళల కే ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులలో ఉన్న వివిధ మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని. ఆయన అన్నారు. వైరా నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నానని అందుకు మీ సహాయ సహకారాలు ఎన్నటికీ మర్చిపోలేనని ఆయన అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా 100 పడకల ఆసుపత్రిని వైరాకు తీసుకొచ్చానని. విద్యార్థిని విద్యార్థులు చదువు కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో కూడా తీసుకొచ్చానని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులలో ప్రధాన సమస్యల సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి సుమారు 17 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశామని ఆయన తెలిపారు. ఒక వైర మున్సిపాలిటీ పరిధిలోనే 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశానని త్వరలోనే ఇళ్ల నిర్మాణాలు పూర్తవుతాయని ఆయన తెలిపారు. మీ తోబుట్టువుగా నన్ను ఆదరించి నన్ను అక్కున చేర్చుకున్నారని గెలిపించిన మీ రుణాన్ని తీర్చుకోలేనని మీ నమ్మకాన్ని వమ్ము చేయనని ఎమ్మెల్యే రామదాసు నాయక్ తెలిపారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పని చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలని రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ..

వైరా మున్సిపాలిటీ పరిధిలోని మాటూరుపేట బ్రాహ్మణపల్లి కాలనీలలో ప్రచార నిమిత్తం వెళ్లిన ఎమ్మెల్యే రాందాస్ నాయకులు స్థానిక మహిళలు తమకు ఇందిరమ్మ చీరలు కావాలని అడగడంతో స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి హుటాహుటిన రెండు రోజుల వ్యవధిలోనే నిర్మల్ జిల్లా నుండి వైరా మున్సిపాలిటీ పరిధిలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలు అందించే విధంగా చర్యలు చేపట్టారని మున్సిపల్ కమిషనర్ గురులింగం తెలిపారు. దీంతో చీరల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు.. మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు.మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్. మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి. మండల యూత్ అధ్యక్షుడు గరిడేపల్లి కిషోర్. పమ్మి అశోక్ రాంపూడి రోశయ్య ధర్నా రాజ శేఖర్ మిట్టపల్లి నాగి కొప్పు రావూరి శబరి గుంటి భవాని. మాజీ కౌన్సిలర్ బత్తుల గీత. పాలేటి నరసింహారావు. వీరంశెట్టి సీతారాములు. పెద్దప్రోలు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కరీంనగర్/చిగురు మామిడి/జనవరి 26 (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో, చావడి వద్ద, కాంగ్రెస్ పార్టీ వద్ద అధ్యక్షుడు ,గ్రామ సర్పంచ్ చింతపూల నరేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. రెడ్డి సంఘం, యువసేన యూత్ వద్ద లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు గాదె రఘునాథ్ రెడ్డి, రైతు వేదిక వద్ద వ్యవసాయ విస్తీర్ణ అధికారి సతీష్, పశువైద్య శాల వద్ద డాక్టర్ సాంబశివరావు, ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ కూన సంపత్, కరీంనగర్ పాల డైరీ వద్ద అధ్యక్షులు చింత పూల సాయన్న,



మున్నూరు కాపు సంఘం వద్ద చింతపుల ఆంజనేయులు, హమాలి సంఘం వద్ద అధ్యక్షులు గుడికందుల శ్రీనివాస్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ హై స్కూల్ లో జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సర్పంచ్ నరేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని అన్నారు.మీ తల్లిదండ్రుల భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని గుర్తు చేశారు. ఇదే పాఠశాల నుండి చదువుకున్న వారు విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదివి డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు వివిధ రంగాల్లో పనిచేస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని మీరు మంచి చదువుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. ఒక వ్యక్తిని ఉన్నతమైన స్థానంలో నిలబెట్టేది కేవలం ఒక విద్య నే మాత్రమే అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని, పి.టి ఉపాధ్యాయుడు ఉన్న క్రీడలు ఆడించడం లేదని వారి దృష్టికి వచ్చిందని తెలిపారు, కచ్చితంగా ఇకపై క్రీడలు కూడా విద్యార్థుల అవసరమేనని కచ్చితంగా క్రీడలో ఆడించాల్సిందేనని అన్నారు. మధ్యాహ్న భోజనాన్ని కూడా వారి పాలకవర్గంతో కలిసే తనిఖీలు చేపడతామని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతపూల అనిల్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుమంత్, మరియు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్రపరిశ్రమకు వచ్చే వారిని ప్రోత్సహించాలి



**ఇక్కడ కాస్ట్ కౌచింగ్ అంటూ ఏదీ లేదు**

సినిమా ఇండస్ట్రీలోకి వచ్చి పనిచేస్తానని ఏ ఆడబిడ్డ, మగబిడ్డ అయినా అంటే వారిని ప్రోత్సహించి పంపాలని, తెలుగు సినీ ఇండస్ట్రీ గొప్పదని అగ్ర కథానాయకుడు చిరంజీవి అన్నారు. జీవితాంతం ప్రేక్షకులను అలరిస్తూనే ఉంటానని తెలిపారు. ఆయన కీలక పాత్రలో అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు' భారీ విజయాన్ని అందుకుని రూ.300 కోట్లకుపైగా వసూళు రాబట్టింది. ఈ సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ సభలో చిరంజీవి మాట్లాడారు. మళ్లీ విజయోత్సవాలను జరుపుకొనే వైభవాన్ని తీసుకొచ్చిన ఘనత దర్శకుడు అనిల్ రావిపూడికి దక్కుతుంది. ఇంతటి ఘన విజయాన్ని అందించిన తెలుగు సినీ ప్రేక్షకులకు ధన్యవాదాలు. సినిమా టీమ్ విజయానందాన్ని అనుభవిస్తుంటే, నాకూ సంతోషంగా ఉంది. అనిల్‌ను చూస్తుంటే రాఘవేంద్రరావుగారు గుర్తుకు వచ్చేవారు. రోజూ సెట్‌లో వినోదాన్ని పంచేవారు. ఈ మూవీ షూటింగ్‌కు వెళ్తుంటే ఎంతో ఆనందంగా ఉండేది. ప్రతి సినిమా కష్టపడి పనిచేస్తాం. కానీ, కొన్ని సినిమా ఫలితాలు ఉత్సాహాన్ని ఇస్తాయి. అలాంటిదే ఈ మూవీ. ఈ సంక్రాంతికి దాదాపు అన్ని సినిమాలను ఆదరించారు. సినిమాలో వెంకీ ఉండాలని కోరుకున్నా. దాన్ని అనిల్ సాకారం చేశాడు. ఎంత పెద్ద స్టార్‌నైనా హ్యాండిల్ చేసే సామర్థ్యం అనిల్ రావిపూడికి ఉంది. మళ్లీ అనిల్‌తో చేసే అవకాశం మా ఇద్దరిలో ఎవరికి వస్తుందో చూడాలి.' ఇక నా కుమార్తె ఇండస్ట్రీలోకి వస్తానంటే ప్రోత్సహించిన తొలి వ్యక్తి మా అబ్బాయి రామ్‌చరణ్. 'రంగస్థలం' కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పనిచేసింది. కష్టం ఒక్కటే ఆయుధమని తెలుసుకున్న వ్యక్తి నా కుమార్తె సుస్మిత. సినీ ఇండస్ట్రీ అద్దంలాంటిది. మనం ఎలా ఉంటామో అలాంటి ఫలితాన్నే ఇస్తుంది. ఎవరైనా సరే సినీ ఇండస్ట్రీలోకి వస్తానంటే వారిని ప్రోత్సహించాలన్నారు.. క్యాస్టింగ్ కౌచ్‌లాంటివి ఉండవు. నువ్వు ప్రొఫెషనల్‌గా ఉండాలి. కొత్త టాలెంట్‌కు ఎప్పుడూ ప్రోత్సాహం లభిస్తూనే ఉంటుంది. ఇందులో చేసిన ప్రతి నటుడు, సాంకేతిక నిపుణుడు ఎంతో ఉత్సాహంగా నటించారు. నయనతార సినిమాలో చేయడమే కాదు, ప్రమోషన్స్ కూడా చేసింది. ఆ మెరిట్ కూడా అనిల్‌కే దక్కుతుంది. సినిమా పరుగులు పెట్టడానికి ఎడిటర్ తమ్మిరాజు కారణం. ఇటీవల ఒకామె మాట్లాడిన వీడియో చూసి, భావోద్వేగానికి గురయ్యా. 'ఏమయ్యా.. చిరంజీవి ఎప్పటి నుంచో కష్టపడుతూనే ఉన్నావు. మమ్మల్ని ఆనందింపజేయడానికి ఓపిక ఉన్నా లేకపోయినా ఇప్పటికీ అలాగే పనిచేస్తున్నావు. డబ్బుల కోసం నువ్వు పనిచేస్తున్నావని నేను అనుకోను. నువ్వు ఇలా కష్టపడుతుంటే నాకు బాధగా ఉంది' అని అన్నారు. నిజంగా ఆ తల్లికి ఈ సభాముఖంగా ధన్యవాదాలు చెబుతున్నా. చిరంజీవి మమ్మల్ని అలరించాలనే కోరుకునే మీ పాజిటివ్ ఎనర్జీ నుంచే నాకు ఈ శక్తి వస్తోంది. ఈ జన్మ ఉన్నంత వరకూ మిమ్మల్ని అలరిస్తూనే ఉంటాను అని చిరంజీవి అన్నారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పని తీరు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- అర్హత ఉన్న చివరి లబ్ధిదారుడి వరకు సంక్షేమ పథకాల అమలు
- 24 వేల 603 నూతన రేషన్ కార్డులు జారీ
- సన్న వడ్లు పండించిన 1.3 లక్షల రైతులకు 137 కోట్ల 81 లక్షల బోనస్ జమ
- 26 కోట్ల 31 లక్షల సబ్సిడితో 9 లక్షల 21 వేల గ్రాస్ సిలిండర్ లు సరఫరా
- 111 కోట్ల 54 లక్షల ఖర్చుతో లక్షా 34 వేల గృహాలకు ఉచిత విద్యుత్ సరఫరా
- విద్యా, వైద్య శాఖల పని తీరు మెరుగయ్యేలా ప్రత్యేక కార్యాచరణ
- గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి తన సందేశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్





పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -26 అక్షరం న్యూస్;

ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పని తీరు ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, తో కలిసి పాల్గొని పోలీసు గౌరవం వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి అర్హులైన నిరు పేద కుటుంబాలకు రేషన్ అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నూతనంగా 24 వేల 603 రేషన్ కార్డులు జారీ చేయడం ద్వారా అదనంగా 86,734 మంది పేదలు రేషన్ ద్వారా సన్న బియ్యం పొందుతున్నారని, ఖరీఫ్ 2024-25 సీజన్ కు సిఎంఆర్ రైస్ డెలివరి 100 శాతం పూర్తి చేసి పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు. వ్యవసాయ రంగం ఆధునీకరించేందుకు ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పునః ప్రారంభించి, జిల్లాలో 61 మంది రైతులను ఎంపిక చేసి 23 లక్షల 36 వేల రూపాయల సబ్సిడితో వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశామని పేర్కొన్నారు. 46 వేల 507 మంది రైతుల నుండి 3 లక్షల 10 వేల 450 మెట్రిక్ టన్నుల సన్న వడ్లు కొనుగోలు చేసి 137 కోట్ల 81 లక్షల బోనస్ రైతుల ఖాతాలలో జమ చేశామని అన్నారు. జిల్లాలో కోటి 68 లక్షల రూపాయల సబ్సిడితో మరో 3180 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట విస్తరించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం క్రింద జిల్లాలోని 1,18,781 మంది లబ్ధిదారులకు 9,30,027 గ్యాస్ సిలిండర్లను 26 కోట్ల 31 లక్షల సబ్సిడితో 500 రూపాయలకే పంపిణీ చేశామని , ఆర్టిసి బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడం ద్వారా 169 కోట్ల 29 లక్షల రూపాయలను ఆదా చేసినట్లు తెలిపారు. జిల్లాలో నిరుపేదలకు 6166 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి లబ్దిదారులకు ప్రతి వారం నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు. గృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 200 యూనిట్లకు లోబడి విద్యుత్తును వినియోగిస్తున్న 1,34,896 మంది కుటుంబాలకు 111 కోట్ల 55 లక్షల సబ్సిడి భరించి జీరో బిల్ జారీ చేశామని అన్నారు. టీజీ రెడ్కో ద్వారా మంథని, నంది మేడారం, శ్రీరాంపూర్, అప్పన్నపేట లో 12 కోట్ల రూపాయల వ్యవయంతో 1 మెగా వాట్ సామర్థ్యం చొప్పున విద్యుత్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. "గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యం" అని చెప్పిన మహాత్మ గాంధీ స్ఫూర్తితో 2025-26 ఆర్థిక సంవత్సరంలో నరేగా క్రింద జిల్లాలో 66 కోట్ల 63 లక్షలు ఖర్చు చేసి 45 వేల 695 కుటుంబాలకు ఉపాధి చేకూర్చామని, జిల్లాలో 7716 మంది స్వశక్తి సంఘాలకు 477 కోట్ల 86 లక్షల రూపాయల బ్యాంకు లింకేజ్ రుణాలను, వడ్డి లేని రుణాల పథకం క్రింద 8 కోట్ల 48 లక్షల నిధులు విడుదల చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మహిళలకు ఆర్థిక , వ్యాపార నిర్వహణలో శిక్షణ ఇచ్చుటకు పెద్దపల్లి లోని రంగంపల్లి వద్ద వీ- హబ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు విప్లవాత్మక సంస్కరణలు చేపట్టింది. రాజీవ్ ఆరొగ్య శ్రీ క్రింద మన జిల్లాలో 91 కోట్ల 14 లక్షలు ఖర్చు చేస్తూ 37 వేల 53 మంది రోగులకు శస్త్ర చికిత్సలు నిర్వహించాం. 23 కోట్ల 75 లక్షలతో గోదావరిఖని ఆసుపత్రి వద్ద చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్, నంది మేడారంలో 5 కోట్ల 75 లక్షలతో చేపట్టిన 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేశామని, 51 కోట్లతో జిల్లా కేంద్రంలో చేపట్టిన 100 పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథనిలో చేపట్టిన 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు.187 కోట్ల 23 లక్షల డి.ఎం.ఎఫ్.టి నిధులతో ఆర్ అండ్ బీ శాఖ ద్వారా 18 కొత్త రొడ్లు, 119 కోట్లతో కునారం ఆర్.ఓ.బి, 160 కోట్ల 30 లక్షల రూపాయలతో గోదావరిఖని లో చేపట్టిన 350 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయని అన్నారు. 2025-26 సంవత్సరంలో 18 జాబ్ మేళాలు నిర్వహించి 290 మంది యువతకు ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు .అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 16 కోట్ల 77 లక్షల ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పించామని, 41 లక్షలతో 468 పాఠశాలలకు గ్యాస్ సిలీండర్ లు, స్టవ్ లను పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎస్టీ, ఎస్సి, బీసీ, మైనార్టీ గురుకుల ద్వారా విద్యార్థులకు పాటు పౌష్టిక ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలకు విజయవంతంగా ఎన్నికలను నిర్వహించి, నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులకు పంచాయతీ పరిపాలన పై ప్రత్యేక శిక్షణ అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిపి రాంరెడ్డి, అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, డి.వేణు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు, పోలీస్ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.









# విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలలకు చేయూత..

- పాఠశాల విద్యార్థులకు టీషర్ట్స్ క్రీడా సామాగ్రి కానుక
- ఆదర్శంగా నిలిచిన పూర్వ విద్యార్థులు

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-26(అక్షరం న్యూస్)

బడి అక్షరం నేర్పుతుంది.. అక్షరం బతుకునిస్తుంది... బతుకు జీవితకాలం వెలుగునిస్తుంది... వెన్నెల్లా వెంటనడుస్తుంది... అలాంటి అక్షర వెలుగులను ఆస్వాదించి, ఇప్పుడు తన ఊరంతటికీ పంచాలని ఎంతోమంది కృషి చేస్తున్నారు. తాము చదివిన పాఠశాలను మరువకుండా ఎంతో కొంత ఆర్థిక సాయం చేస్తూ ఈతరం విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు 2013--2014 బ్యాచ్?కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు తమ బాల్య జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, ప్రస్తుత పాఠశాల విద్యార్థులు తాము ఎదుర్కొన్న కష్టాలు ఎదుర్కోకుండా ఉండాలనే ఉద్దేశంతో ముందుకొచ్చారు.తమ విద్యార్థి దశలో క్రీడా ఉపాధ్యాయుల కొరత, స్పోర్ట్స్ యూనిఫాం లేకపోవడం,



సరైన సామగ్రి లేమి కారణంగా ఎన్నో ఇబ్బందులు పడ్డామని . అలాంటి పరిస్థితులు ఇప్పుడు ఉన్న విద్యార్థులకు రాకూడదనే తపనతో, స్పోర్ట్స్ టీ-షర్టులు, వాలీబాల్, నెట్ హ్యాండ్?బాల్, షట్ల్స్, షాట్?పుట్, క్యారం బోర్డు, చెస్, రింగ్స్ వంటి క్రీడా సామగ్రిని తమ బ్యాచ్ తరపున అందజేశారు...ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాకిషన్ తో పాటు ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ కోలా కృష్ణ, వార్డు సభ్యులు పూర్వ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. తమ చదువు పూర్తయిన తర్వాత కూడా పాఠశాలపై మమకారం చూపుతూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం సేవ చేయడం నిజంగా ప్రశంసనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో 2013--2014 బ్యాచ్?కు చెందిన ఈసరి అంజి, మ్యాకల నరేష్, చెంగల మహేష్, విక్రమ్, మహేష్, మహేందర్, కిషన్, కిరణ్, అశోక్, దేవేందర్, మధు, సాయి, నవీన్, భాస్కర్, ప్రతీప్, రాకేష్, అంజిబాబు, యాదయ్య, ప్రసాద్, కార్తీక్, కరుణాకర్, కళ్యాణ్, శ్రీకాంత్, వెంకటస్వామి, రాజేష్ తదితరులు, గ్రామ యువకులు పాల్గొన్నారు




# రామగుండం రైల్వే స్టేషన్‌లో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

- శివాజీ నగర్ 26వ డివిజన్?లో జాతీయ జెండా ఆవిష్కరించిన అనుమాస శ్రీనివాస్



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

దేశానికి గర్వకారణమైన 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం రైల్వే స్టేషన్ పరిధిలోని శివాజీ నగర్ 26వ డివిజన్?లో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను జీన్స్ కాంగ్రెస్ నాయకులు, రైల్వే డివిజనల్ మెంబర్ అయిన అనుమాస శ్రీనివాస్ అత్యంత గౌరవంతో ఆవిష్కరించారు.జెండా ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించగా, పరిసర ప్రాంతం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైల్వే ఉద్యోగులు, యువత, మహిళలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని వేడుకలకు మరింత శోభను చేకూర్చారు.ఈ సందర్భంగా అనుమాస శ్రీనివాస్ మాట్లాడుతూ,"గణతంత్ర దినోత్సవం మన రాజ్యాంగ విలువలను గుర్తు చేసుకునే పవిత్రమైన రోజు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి పౌరుడి పాత్ర ఎంతో కీలకం. రైల్వే వ్యవస్థ దేశ ఆర్థికాభివృద్ధికి వెన్నెముక లాంటిది. రైల్వే పరిధిలోని కాలనీల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పన కోసం నిరంతరం కృషి చేస్తాం" అని తెలిపారు.శివాజీ నగర్ 26వ డివిజన్?లో పారిశుద్ధ్యం, రహదారులు, తాగునీటి సౌకర్యాలు, రైల్వే ప్రయాణికులకు మౌలిక వసతుల మెరుగుదల వంటి అంశాలపై తన పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో తాను ఎప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు.

# మంచిగా చదువుకో బిడ్డ.. ఏదైనా ఆపద ఉంటే హరీష్ రెడ్డి ఆదుకుంటడు కెటిఆర్

- ఖనికి చెందిన పేద విద్యార్థికి వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ల్యాప్ టాప్ అందజేసిన హరీష్ రెడ్డి.
- రాబోయే రోజుల్లో రామగుండంలో హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఐటీ టవర్ ఏర్పాటుకు సహకరిస్తాం: కెటిఆర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం కార్పొరేషన్ పరిధి గోదావరిఖని చౌరస్తాకు చెందిన మేకల రవి సుమన్ తండ్రి మేకల(రేడియం) శ్రీనివాస్ కుమారుడు పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో బిఏ హానర్స్ ఇన్ మాస్ మీడియా కమ్యూనికేషన్ లో విద్యనభ్యసిస్తున్నారు. విద్యలో భాగమైన ల్యాప్ టాప్ అవసరం ఉండగా తన చదువులో ల్యాప్ టాప్ లేక ఇబ్బందులు పడుతున్నారని, విషయం తెలుసుకున్న రామగుండము నియోజకవర్గం బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు, వ్యాల్ల హరీష్ రెడ్డి సోమవారం హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో రవి సుమన్ కు కేటీ రామారావు చేతులమీదుగా ల్యాప్ టాప్ అందజేశారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో పేదల పక్షపాతిగా, నిరుపేదలు, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు వివిధ వర్గాలకు చెందిన ఆపదలో ఉన్నవారికి అండగా వివిధ రకాలుగా హరీష్ రెడ్డి చేస్తున్న సేవలను అభినందించారు. రాబోయే రోజుల్లో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక మంచి యువతకు ఉపాధి కల్పించేలా ఐటి టవర్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు అలాగే రవి సుమన్ మంచిగా చదువుకొని.. ఈ ప్రాంతానికి ఆదర్శంగా నిలువాలని.. ఇలాంటి పేదవారిని ఉన్నతంగా తీర్చిదిద్దడంలో అవసరమైన సహాయ సహకారాలు అందించాలని హరీష్ రెడ్డికి సూచించారు. రవి సుమన్ కుటుంబ సభ్యులు హరీష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ కోఆప్షన్ మెంబర్ తస్నిం బాను, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యుత్ అధికారిగా వెంకటేశ్వర్లు ప్రశంసా పత్రం




జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

హన్మకొండ నక్కల గుట్టలోని తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో పలువురు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేసారు. వివిధ అంశాలలో ప్రగతి కనబరచి, వినియోగదారులకు అత్యుత్తమ సేవలందించినందుకుగాను గోదావరిఖని ఏడీఈ వెంకటేశ్వర్లుకు సంస్థ సీ, ఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. కాగా వెంకన్న గా సుపరిచితులైన ఏడీఈ వెంకటేశ్వర్లు ప్రశంసా పత్రం అందుకోవడం పట్ల సంస్థ ఉద్యోగులు, ఆయన శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

- **ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆర్జీ-3 జి యం లు సుంకర మధుసూదన్, కొలిపాక నాగేశ్వరరావు**
- **ఆర్.జి.త్రీ , ఏ.పి.ఏ.ఏరియాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**

రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 26 అక్షరం న్యూస్: ప్రజలందరికీ, స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం అందిస్తూ రూపొందించిన భారత రాజ్యాంగానికి 77 సంవత్సరాలు గడిచాయని, అందరము బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆర్జీ-3 జి యం లు సుంకర



మధుసూదన్, కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి సంస్థ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో జి.యం. కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తదుపరి స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన ప్రధాన వేడుకల్లో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తదుపరి నిర్వహించిన కవాతు ప్రదర్శనలో భాగంగా ఏరియా సెక్యూరిటీ సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం గణతంత్ర దినోత్సవానికి ఒక ప్రత్యేకత




ఉందని వందేమాతరం గీతాన్ని ఆలపించి నేటికీ 150 సంవత్సరాలు అయిందని, దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1950, జనవరి 26 న అమలులోకి వచ్చిందన్నారు. ప్రజలే పాలకులుగా రూపు దిద్దుకున్న మన భారత దేశానికి ఒక దశ, దిశ కల్పించడం కోసం రాజ్యాంగ రూపకల్పన చేశారన్నారు. భారత రాజ్యాంగ ప్రతిని రూపొందించిన కమిటీకి అధ్యక్షుడిగా వ్యవహరించి, రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ని మనం మరిచిపోలేమన్నారు. వారు దేశంలోని భిన్న నాగరికతలు, భిన్న మతాలు, కులాలు, ప్రాంతాలకు ప్రాధాన్యమిస్తూ రాజ్యాంగ రూపకల్పన చేశారన్నారు. ప్రతీ ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తిని గ్రహించి, హక్కుల కోసమే కాకుండా, బాధ్యతలను కూడా తెలుసు కొని జీవించాలన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ఉద్యోగుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ప్రతి ఉద్యోగి భద్రత తో వారి వారి స్థాయిలో బాధ్యతతో కూడిన విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రస్తుతం మార్కెట్ లో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా పని చేస్తేనే సంస్థ మనుగడ



సాధ్యమవుతుందని అన్నారు. ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా పరిసర ప్రాంతాల ప్రజల కోసం ఎన్నో సామాజిక, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా, సంస్థ సామాజిక బాధ్యత క్రింద కోట్లాది రూపాయలు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. గత సంవత్సరం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. కోల్ ఇండియా స్థాయిలో వివిధ విభాగాల్లో గెలుపొందిన వారిని సన్మానించారు. సెక్యూరిటీ సిబ్బందికి నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ వేడుకల్లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షులు కోల శ్రీనివాస్, ఎస్వోటుజియంలు యం. రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, సేవా సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ రక్షణతోనే నిజమైన గణతంత్రం

- **సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం ప్రమీల, నగేష్, బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు మాస రాజయ్య**

జ్యోతి నగర్ ఎన్టిపిసి, జనవరి 26: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం అనే పునాదులపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహకులు మార్షల్ దుర్గం ప్రమీల, నగేష్,బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు మాస రాజయ్య అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ సమతా గ్రంథాలయంలో నిర్వహించిన వేడుకల్లో వారు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గణతంత్ర దినోత్సవం కేవలం జెండా ఆవిష్కరణకే పరిమితం కాకుండా, రాజ్యాంగ స్పృహను మేల్కొలిపే దినంగా మారాలని ఆకాంక్షించారు. శతాబ్దాలుగా అణచివేతకు గురైన వర్గాలకు సమాన పౌరసత్వ హక్కులు కల్పించడమే భారత గణతంత్ర ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ గణతంత్రాన్ని కేవలం రాజకీయ వ్యవస్థగా కాకుండా సామాజిక మార్పుకు సాధనంగా భావించారని గుర్తు చేశారు. సమాజంలో అసమానతలు తొలగినప్పుడే నిజమైన గణతంత్రం సాధ్యమవుతుందని అంబేద్కర్ విశ్వసించారని తెలిపారు. భగవాన్ బుద్ధుడు బోధించిన కరుణ, మైత్రీ, తర్కం వంటి విలువలే భారత



రాజ్యాంగానికి నైతిక బలాన్ని ఇస్తాయని అన్నారు. మూఢనమ్మకాలు, కుల బానిసత్వం నుంచి సమాజాన్ని విముక్తి చేసేందుకు అంబేద్కర్ ప్రబోధించిన నవయాన బౌద్ధం నేటి తరానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. గణతంత్ర ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తికి కూడా అందినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయని, యువత సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలను రక్షిస్తూ, బుద్ధుని ధమ్మ మార్గంలో నడుస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు మల్లేపల్లి తులసి, 33వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్, ఎన్టిపిసి మహిళా అధ్యక్షురాలు నాస సునిత, యూత్ నాయకులు జూలా అవినాష్, చిలుక రాజయ్య, జింక రాజయ్య, మంథని శ్రీకాంత్, నాగభూషణం, వెంకటస్వామి, సమతా సైనిక దళ్ సభ్యులు చీమల ఆనంద్, జిమ్మిడి శాంతికుమార్, గన్న మహేష్, దుర్గం వెంకట నరసయ్య, దార మొండయ్య, బెక్కం నిఖిల్ సాయి, హరక్షిత, తాళ్లపెల్లి రవళి, అంగన్వాడి టీచర్లు, యూపీఎస్ దుర్గయ్యపల్లె పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -26(అక్షరం న్యూస్ )

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ముస్తాబాద్ మండలం చీకోడ్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బజరంగ్దళ్ యూత్ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను యూత్ సభ్యులు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవిద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని యూత్ సభ్యులు ఆకాంక్షించారుప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థులు అంటేనే నిరుపేద విద్యార్థులు చదువుకుంటారని వారికి ప్రోత్సాహం ఇవ్వడం చాలా గొప్ప విషయమని పలువురు వక్తలు అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని విద్యార్థులు భజరంగ్దళ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇండోర్ క్రీడా సామాగ్రి పంపిణి



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-26(అక్షరం న్యూస్)

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గ్రామపంచాయితీ నిధుల తో సర్పంచ్ బైతి దుర్గమ్మ నవీన్. పాలక వర్గం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇండోర్ క్రీడా సామగ్రి పంపిణీ చేసారు..విద్యార్థుల శారీరక దృఢత్వం, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మామిండ్ల కనుకవ్వ శ్రీనివాస్?తో పాటు వార్డు సభ్యులు బద్ధ రాములు, చిర్రం మహేష్, రూప, కొమ్మెట రాజు, కొమ్మెట రాజలింగయ్య, అంతడుపుల మంజుల దేవయ్య, కొండం విష్ణు, జంపెల్లి తిరుపతి, గోక దివ్య స్వామి పాఠశాల చైర్మన్ పల్లె పూజిత , ప్రధానోపాధ్యాయులు వినీల , గ్రామ యువకులు, గ్రామ ప్రజలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాల సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మాల సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మర్రి ఐలయ్య జనరల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని గోదావరిఖని సోమవారం మాల సంఘం కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. రామగుండం నియోజకవర్గం ఇన్చార్జ్ అయిన మాలశీ మధు చేతుల మ జాతీయ పతాక ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగము 1950 జనవరి 26న అప్పటి భారత ప్రభుత్వము అమలు లోకి తీసుకొని వచ్చిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో మాల సంఘం అధికార ప్రతినిధి కడమండ శ్రీహరి, సమన్వయకర్త నంది నరేష్, వీరితోపాటు పిట్టల వెంకటి, దాసరి రామస్వామి, నూకల మొండి, నంది నాగేశ్వరరావు, పెద్దపెల్లి జిల్లా జన విజ్ఞాన పరిషత్ అధ్యక్షులు ఎరుకల లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి జూపాక పోశం, ఎరుకల లింగమూర్తి, గడ్డం నారాయణ, కోలా కనకయ్య, టీం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అందుగుల రాజేశం, అందుగుల లింగయ్య, జక్కుల నారాయణ, సంఘాల పద్మారావు , రామరాజు, మద్దెల శ్రీనివాస్,కారం వినయ్ ,తమ్మాటి ఆనంద్, అధిక సంఖ్యలో మాల సంఘ నాయకులు పాల్గొన్నారు.నివాళులు అర్పించిన సమయంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్,మహంకాళి, స్వామి,గట్ల రమేష్ ,తిప్పారపు శ్రీనివాస్, పాత పెల్లి రవి,విజయ్ ,రాము ,తదితర కాంగ్రెస్ నాయకులు సీనియర్ జర్నలిస్ట్,గాంధీ గిరి గాంధీ, మాదాసు రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి జ్ఞాపకార్థం లద్నాపూర్‌లో రక్తదాన శిబిరం



రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 26 అక్షరం న్యూస్:

రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో స్నేహితుడు పన్నాల సతీష్ జ్ఞాపకార్థంగా టీం విఐపి లద్నాపూర్ ఆధ్వర్యంలో కియా హాస్పిటల్ -- రాజేంద్రప్రసాద్ రెడ్?క్రాస్ రక్తనిధి కేంద్రం వైద్య బృందం సహకారంతో సోమవారం లద్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి గ్రామ యువతతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా విశేష స్పందన లభించింది. సుమారు 100 మంది స్వచ్ఛంద రక్తదాతలు ముందుకు వచ్చి రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రక్తదాతలకు ముందుగా వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం సురక్షితంగా రక్తసేకరణ చేపట్టారు. పన్నాల సతీష్ సేవాభావాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయన జ్ఞాపకార్థంగా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమం నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు టీం విఐపి లద్నాపూర్ సభ్యులు తెలిపారు. రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని, యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ--3 జనరల్ మేనేజర్ మధుసూదన్, గ్రామ సర్పంచ్ వనం రామచంద్రరావు, ఉప సర్పంచ్ అడ్డూరి శ్రీకాంత్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ అధికారి సతీష్, ప్రజాప్రతినిధులు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదాతలను ప్రోత్సహించారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ, శిబిర నిర్వహణకు సహకరించిన కియా హాస్పిటల్ -- రాజేంద్రప్రసాద్ రెడ్?క్రాస్ రక్తనిధి కేంద్రం వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని టీం విఐపి లద్నాపూర్ సభ్యులు వెల్లడించారు.

## కేశవ నగర్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

- **జెండా ఆవిష్కరించిన కాలనీ అధ్యక్షులు నాగేష్**



గచ్చిబౌలి ప్రతినిధి కేశవ్ నగర్, బసవతారక నగర్, గౌల్దొడ్డి వివిధ పాఠశాలలలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా మువెన్నెల జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించిన కేశవ నగర్ కాలనీ ప్రెసిడెంట్ నగేష్. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంబీసీ చైర్మన్ జెర్పిటి జైపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగం వల్ల మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని దేశానికి స్వాతంత్రమెంత అవసరమో ప్రజలు స్వేచ్ఛగా బ్రతకడానికి రాజ్యాంగం ఒక వరం లాంటిదని సర్వసత్తాక సామ్యవాద లౌకిక గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించి నేటికీ సరిగ్గా 76 ఏళ్ళుపూర్తి చేసుకొని77 వ వసంతం లోకి అడుగు పెడుతున్నామని తెలియచేసి,శేరిలింగంపల్లి నియోజక వర్గ ప్రజలకు 77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, బాలు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జాతీయ

# జెండాను ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

- **నిరంతరం చట్టబద్ధంగా, నిబద్ధతతో, ధైర్యంగా, క్రమశిక్షణతో సమర్థవంతంగా విధులు నిర్వహించాలి.**



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పోలీసులు నిరంతరం చట్టాన్ని గౌరవిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. భారత రాజ్యాంగం ద్వారా దేశ పౌరులకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి మౌలిక విలువలు లభించాయని తెలిపారు. ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణ పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. చట్టాలను గౌరవిస్తూ, సామాజిక బాధ్యతతో ప్రతి పౌరుడు మెలగాలని సూచించారు. మన రాజ్యాంగం అందించిన స్ఫూర్తితో ఈరోజు మనం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతూ ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రతి భారతీయుడి హృదయంలో గణతంత్ర దినోత్సవం ఒక ప్రత్యేకమైన దినమని అన్నారు. ఎందరో త్యాగధనుల త్యాగఫలితమే గణతంత్ర దినోత్సవమని, వారి ప్రాణత్యాగాల వల్లనే మనం ఈరోజు స్వేచ్ఛగా జీవిస్తున్నామని తెలిపారు. అలాంటి మహనీయులను ఎప్పటికీ స్మరించుకోవాలని అన్నారు. పోలీసు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు మరియు సిబ్బందికి సీపీ గారు స్వహస్తాలతో ప్రశంసాపత్రాలు అందజేశారు. లిఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ఏసీపీ స్పెషల్ బ్రాంచ్ నాగేంద్రగౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు, వివిధ ఇన్స్పెక్టర్లు, ఏఓ శ్రీనివాస్, సీఐలు, ఆర్?ఐలు, ఎస్?ఐలు, ఆర్?ఎస్?ఐలు, వివిధ వింగ్స్ సిబ్బంది, సీపీఓ సిబ్బంది, సీఏఆర్ హెడ్?క్వార్టర్స్ సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ తదితరులు పాల్గొన్నారు.







# ఎన్టిపిసి రామగుండంలో ఘనంగా గణతంత్ర వేడుకలు..

- **జాతీయ పతాకం ఎగురవేసిన సీకే సమంత**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్?టీపీసీ రామగుండం సంస్థలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టౌన్షిప్ లోని మహాత్మా గాంధీ స్టేడియంలో ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత జాతీయ పతాకాన్ని గురవేశారు. అనంతరం సిఐఎస్ఎఫ్ దళాలు నిర్వహించిన పరేడ్ లో గౌరవ వందనం స్వీకరించారు. గణతంత్ర దినోత్సవాన్ని ఉద్దేశించి నిర్వహించిన సభలో చంద్రన్ కుమార్ సమంత మాట్లాడుతూ, ఎన్?టీపీసీ రామగుండం ఉద్యోగుల అంకితభావం, కృషిపై గర్వం వ్యక్తం చేశారు. దేశానికి సుస్థిరమైన, విశ్వసనీయమైన విద్యుత్ సరఫరా అందించడంలో సంస్థ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. “మీ నిరంతర శ్రమ, నిబద్ధత వల్ల ఎన్?టీపీసీ రామగుండం దేశ శక్తి రంగంలో కీలక స్థానాన్ని నిలుపుకుంటోంది” అని పేర్కొన్నారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. నృత్యాలు, దేశభక్తి గీతాలు వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి.





ఈ సందర్భంగా విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులకు యూనిట్ స్థాయి ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేసి సత్కరించారు. ఈ వేడుకలకు దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత, అన్ని విభాగాల ప్రధాన నిర్వాహకులు, కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం సీనియర్ కమాండెంట్, విభాగాధిపతులు, మానవ వనరుల విభాగాధిపతి, ప్రధాన వైద్య అధికారి, భద్రతా దళ అధికారులు, మహిళా సంక్షేమ సంఘం సీనియర్ సభ్యులు, కార్మిక సంఘాలు--సంఘాల ప్రతినిధులు గుర్తింపు యూనియన్ బి ఎం ఎస్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి కార్యదర్శి ఎన్ భాస్కర్ రాజు ఐఎన్టియుసి కార్యదర్శి వేముల కృష్ణయ్య అధికారుల సంఘం అధ్యక్షులు మహేందర్ కార్యదర్శి నితీష్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యదర్శి నవనీత్ రాథోడ్, జ్యోతిక రిక్రియేషన్ కార్యదర్శి రాజనర్సయ్య ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు ఈడి పండ్లు పంపిణీ చేశారు.






## ఎన్టిపిసి కార్మిక్ సంఘ్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి టౌన్షిప్‌లోని భారతీయ మజ్దూర్ సంగ్ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర వేడుకలను సోమవారం ఎన్టిపిసి గుర్తింపు యూనియన్ ఎన్ టి పి స కార్మికు సంగ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్తింపు యూనియన్ కార్యదర్శి ఎన్. సాగర్ రాజు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ, దేశ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోగుల స్వామి, బాలయ్య, బాదే అంజయ్య, కంది సత్తయ్యతో పాటు ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బి ఎం ఎస్ కాంటాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ( బి ఎం ఎస్ ) ఆధ్వర్యంలో. సోమవారం ఎన్టిపిసి గేట్ నెంబర్ 2 కాకతీయ ముఖ ద్వారం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పతాక ఆవిష్కరణకు స్టేట్ సెక్రటరీ కంది శ్రీనివాస్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ త్రిదండపాణి శ్రీనివాస్ జనరల్ సెక్రటరీ గొల్లూరి పురుషోత్తం ముఖ్య కార్యకర్తలు దాసరి రాజ్ కుమార్ లెక్కల పవన్ అగు అజయ్ తిరుపతిరెడ్డి ఈదునూరి కొమరయ్య కంద లోకనాథన్ ఎండి అన్వర్ జి రమేష్ మరియు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఎన్ టి పి సి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఘనతంత్ర దినోత్సవం



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం జ్యోతి నగర్ సిపిఎస్ ఎన్టిపిసి స్కూల్లో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సబ్బని స్రవంతి జెండా ఆవిష్కరణ చేసి అనంతరం విద్యార్థులను ఉద్దేశించి సందేశం ఇచ్చారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. క్రీడా పోటీ లలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానంతో పాటు మిఠాయి లు పంపిణి చేసారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శ్రీదేవి, రాజేష్ కుమార్, రంజిత ,దేవేందర్, అంగన్వాడీ టీచర్ సుజాత , ముఖ్య సలహాదారులు జనగామ తిరుపతి తల్లిదండ్రులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## ఎంపీపీఎస్ ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



జగిత్యాల/మెట్ పల్లి/జనవరి 26/అక్షరం న్యూస్:

ఇబ్రహీంపట్నం మండలంలోని ఎంపీపీఎస్ వర్షకొండ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పొనకంటి వెంకట్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పొనకంటి వెంకట్ మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం దేశానికి ఉన్న గొప్ప ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. అలాగే పాఠశాల అభివృద్ధికి అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించేందుకు గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయభాస్కర్ , ఉప సర్పంచ్ జయ సామిల్ , వి డి సి అధ్యక్షులు బాయిలింగ్ రెడ్డి , గ్రామ వార్డు సభ్యులు, తల్లిదండ్రులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# మేడారం భక్తులకు అందుబాటులో ఆర్టీసీ సేవలు

- ఆర్టీసీతో సురక్షిత ప్రయాణం..సుఖమయ దర్శనం.
- ఆర్టీసీ ప్రత్యేక బస్సులను వినియోగించుకోవాలి.
- మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయండి.
- ప్రజా రవాణాలో ఆర్టీసీ పాత్ర కీలకంగా ఉండాలి.
- ఘనంగా మేడారం ప్రత్యేక బస్సుల ప్రారంభోత్సవం.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 26 /అక్షరం న్యూస్ - : ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం నవ్మక్క-సారలవ్మ జాతరకు వెళ్లే భక్తుల కోసం కొత్తగూడెం ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను సోమవారం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. స్థానిక బస్టాండులో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన బస్సులకు పచ్చజెండా ఊపి ప్రయాణాన్ని ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతర సమయంలో భక్తులకు ఎటువంటి రవాణా ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ యాజమాన్యం ముందస్తుగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ప్రైవేట్ వాహనాల కంటే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం ఎంతో సురక్షితమని, భక్తుల రద్దీకి అనుగుణంగా మరిన్ని బస్సులు నడపాలని అధికారు లకు సూచించారు. ముఖ్యంగా కార్మికులు, పేద ప్రజలు అధిక సంఖ్యలో ఈ జాతరకు తరలివెళ్తారని, వారి సౌకర్యార్థం బస్టాండ్?లో తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని సూచించారు. జాతర ముగిసే వరకు నిరంతరం బస్సు సర్వీసులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి, మెకానిక్ ఫోర్ మెన్ వాకా వెంకటేశ్వర్లు, వై నాగేశ్వర్ రావు, కె మోహన్ రావు, విజయలక్ష్మి, ఎంప్లాయిస్ యూనియన్, సిపిఐ నాయకులు కందుల భాస్కర్, గెడ్డాడు నగేష్, యూసుఫ్, ధర్మరాజు, అన్నెం లక్ష్మీనారాయణ, మిర్యాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..





రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-26(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలో ని అన్ని గ్రామాలలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు అధికారులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండా ను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ రామచంద్రం, మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో లచ్చాలు. ఎం ఆర్ సి లో మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్సై గణేష్, సెస్ సేవ సధన్ లో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి నీటి పారుదల శాఖ అధికారి డిఈ రవికుమార్, పోతుగలే వ్యవసాయ మార్కెట్ లో చైర్మన్ తలారి రాణి నర్సింలు, ముస్తాబాద్ పోతుగల్ పాక్స్ లో అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి , బిజెపి మండల అధ్యక్షులు సౌళ్ళ క్రాంతి కుమార్, బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు,మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, వివిధ సంఘాల వద్ద నాయకులు , ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు, 22 గ్రామాలలో గ్రామపంచాయితీ కార్యాలయాలలో నూతన సర్పంచులు మూడు రంగుల జెండాను ఎగురవేశారు. బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ప్రధాన కూడలి గుండా విద్యార్థుల ర్యాలీ ఆకర్షణగా నిలిచాయి ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు

ఈ కార్యక్రమల లో పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ, ప్రయివేట్ ఉపాధ్యాయులు ఉద్యోగస్తులు, వివిధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 26 అక్షరం న్యూస్:

రామగిరి మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రభుత్వ కార్యాలయంలో, గ్రామ పంచాయతీలలో, వివిధ పార్టీలు, కుల సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. రామగిరి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ పర్నంది సుమన్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనాథ్, మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ కొమురయ్య, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై శ్రీనివాస్, రత్నాపూర్ రైతు వేదికలో ఏవో చిందం శ్రీకాంత్, బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రదీప్ కుమార్, ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయలలో సర్పంచులు పల్లె ప్రతిమ- పివి రావు, కొండవేన దివ్య- సుధాకర్, రేండ్ల శారద- కుమార్, కొండ మంజుల- శ్రీనివాస్, మంథని చంటి, ఇల్లందుల సంజీవ్, చిందం మహేష్, సుంకరి మహేందర్, వనం రామ్ చందర్ రావు, పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య, వీరగోని రమాదేవి - శ్రీనివాస్,రొడ్డ మౌనిక- కుమార్, ముస్కుల నరేందర్ రెడ్డి, తాండ్ర యమునా- శ్రీనివాస్, కన్నూరి రవీందర్, ఆయా గ్రామపంచాయతీలో జాతీయ జెండాలను ఎగరవేసి సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజా రాణి, డిప్యూటీ తాసిల్దార్, మానస, ఎంపీఓ, మౌనిక, సూపరిశీటెండేశీట్, దేవరకొండ ఉమేష్, ఈసీ మౌనిక, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ ఎండి షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పెద్దపల్లి టౌన్ జనవరి 26 అక్షరం న్యూస్

గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఘనంగా జరిగాయి.ప్రెస్ క్లబ్ అద్యక్షులు నారాయణదాస్ అశోక్,ప్రదాన కార్యదర్శి పోగుల విజయ్ లు మహనీయుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అద్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం 26 జనవరి 1950 నుంచి అమల్లోకి వచ్చిందని,ఈ సందర్భంగా దేశంలో కుల,మతాలకు అతీతంగా అందరు జరుపుకునే జాతీయ పండగగా పేర్కొన్నారు. స్వతంత్ర సమరయోదుల త్యాగాలను, అంబేడ్కర్? రాజ్యాంగ నిర్మాత కృషిని,భారత రాజ్యాంగ విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారుడు చింతకింది చంద్రమౌళి,కోశాధికారి వీరమల్ల విద్యాసాగర్ రావు,ఉపాధ్యక్షులు కొండా లింగమూర్తి యాదవ్, ఈదునూరి జైపాల్, సంయుక్త కార్యదర్శి కొమిరిశెట్టి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు ముత్యాల కృష్ణమూర్తి, అడిచర్ల రమేష్, కొలిపాక కృష్ణ,చేగొండ రవికుమార్ తోపాటు ప్రెస్ క్లబ్ సభ్య పాల్గొన్నారు

## ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా చెదలు నారాయణ ఎంపిక



జగిత్యాల/మెట్?పల్లి/జనవరి 26/అక్షరం న్యూస్:

మెట్‌పల్లి మండలం వెల్లుల గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న చెదలు నారాయణ ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఎంపికయ్యారు. సోమవారం నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ చెదలు నారాయణకు ప్రశంస పత్రాన్ని అందజేశారు.గ్రామాభివృద్ధి, పంచాయతీ పాలనలో పారదర్శకత, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో చూపిన నిబద్ధతకు గాను జగిత్యాల జిల్లాలో ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఆయనకు ఈ గౌరవం దక్కినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా చెదలు నారాయణను పలువురు ప్రజాప్రతినిధులు, సహచరులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు. ఈ అవార్డు రావడం పట్ల చెదలు నారాయణ హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరింత అంకితభావంతో ప్రజాసేవ కొనసాగిస్తానని తెలిపారు.

## దేశ ప్రగతిలో చేనేత కార్మికుల పాత్ర మరువలేనిది

- బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షురాలు దాసరి ఉష
- ఘనంగా గణతంత్ర వేడుకలు



పెద్దపల్లి టౌన్ జనవరి 26 అక్షరం న్యూస్

భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు,బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షురాలు దాసరి ఉష పెద్దపల్లి పద్మశాలి సంఘ భవనంతో పాటు,అమర్ నగర్ లోని పూలే విగ్రహం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మహనీయులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ,ప్రగతిలోనూ చేనేత కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు.1930లో పూర్ణ స్వరాజ్ ప్రకటించుకున్న నాటి నుండి నేటి వరకు పద్మశాలీలు దేశానికి వెన్నుముకగా నిలిచారని గుర్తుచేశారు.బ్రిటిష్ వస్త్రాలను బహిష్కరించి,స్వదేశీ చేనేత వస్త్రాలనే ధరించి ఉద్యమించడంలో మన సోదరులు చూపిన సాహసం చరిత్రలో నిలిచిపోతుందని ఆమె పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమకారుడు,ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఉష పిలుపునిచ్చారు.ఈ క్రమంలోనే వచ్చే ఫిబ్రవరి 16న బాపూజీ విగ్రహం జిల్లాకు రాబోతున్నట్లు ఆమె వెల్లడించారు.విగ్రహ ప్రతిష్టాపన కోసం త్వరలోనే ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి,అనువైన స్థలాన్ని ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు.పద్మశాలీలందరూ ఐక్యమత్యంతో ఉండి రాజకీయ, సామాజిక రంగాల్లో రాణించాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్, వైస్ ప్రెసిడెంట్ కొండి సతీష్,మహిళా కన్వీనర్ సిరవేన స్వప్న,మండల కన్వీనర్లు రాజేందర్,సలేంద్ర కొమురయ్య, రమేష్, మాలిక్, రాజుకుమార్,పద్మశాలి సంఘం నేతలు ఆడెపు సుధాకర్,శ్రీనివాస్,రవి, లక్ష్మినారాయణ, ధనంజయ, భూమేష్, అలువాల రాజేందర్ తోపాటు పలువురు బీసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



జగిత్యాల /మెట్?పల్లి /జనవరి 26/అక్షరం న్యూస్:

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మెట్?పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, మున్సిపాలిటీ అధికారులు మరియు సిబ్బంది పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వక్తలు వివరించారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి..

**దళిత సంఘాల నేతల డిమాండ్?**




పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 26 అక్షరం న్యూస్;

ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మహిళలను రేప్? చేస్తే పుణ్యం వస్తుందంటూ మహిళలను కించపరుస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలని వివిధ దళిత సంఘాల నేతలు డిమాండ్? చేశారు. సోమవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నేతలు మాట్లాడుతూ మధ్యప్రదేశ్ రాష్ట్రంకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే పూల్‌సింగ్ బరయ్యా చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమైనవని వారు మండిపడ్డారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే దేశంలో ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు అందుతున్నాయన్నారు. ముఖ్యంగా స్త్రీలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించేలా రాజ్యాంగంలో మహిళల రక్షణ కోసం ప్రత్యేక ఆర్టికల్స్?ను అంబేద్కర్ పొందుపర్చారన్నారు. ఐతే కొంతమంది మూర్ఖులు రాజ్యంగ స్ఫూర్తిని తుంగలో తొక్కుతూ భారత రాజ్యాంగం అమలుల్లోకి వచ్చి 77 సంవత్సరాలు అవుతున్నా, నేటికి ఎస్సీ, ఎస్టీ, బీసీల పై అగ్రనేతల దురహంకారం తగ్గటం లేదని వారు వాపోయారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నామని, అందులో భాగంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మీ అంబేద్కర్ పుస్తకం అందించి ఘన సన్మానిం చమన్నారు. ఆల్ ఎంప్లాయిస్ సోసైటీ ఫౌండర్ లింగమల్ల శంకరయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, పెద్దపల్లి జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కొంకటి లింగమూర్తి, మహిళ సంఘం నాయకురాలు ఎస్.రామలక్ష్మీ, ఈ.భాగ్యలక్ష్మి, పీ.విజయ, ఎండీ సూర్య, శీర్ష తదితరలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణతోనే ప్రజాస్వామ్యానికి భద్రత

- ప్రజాస్వామ్య విలువల కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి.
- సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ఘనంగా గణతంత్ర వేడుకలు.
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.





భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం / జనవరి 26 / అక్షరం న్యూస్ –: రాజ్యంగా పరిరక్షణతోనే ప్రజాస్వామ్యానికి భద్రత ఉంటుందని, ప్రస్తుత పరిస్థితిలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతీ భారతీయ పౌరిడిపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. 77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిపిఐ, ప్రజాసంఘాలు, పంచాయతీ పాలకవర్గా, ఉద్యోగ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గవ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు గ్రామ పంచాయతీ కార్యాలయాలు, కార్మికుల అడ్డాలు, బస్తీ సెంటర్లు, పార్టీ కార్యాలయాల్లో పర్యటించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లే దేశంలోని అణగారిన వర్గాలకు హక్కులు లభిస్తున్నాయని, ఆ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల కోసం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. దేశ సమగ్రతకు, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచే గణతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ చాటాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్య ప్రజల నుంచి పట్టణాల్లోని కార్మికుల వరకు అందరి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, భూక్య దస్రు, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు, నాయకులు వంగ వెంకట్, నేరెళ్ల రమేష్, గెడ్డాడు నగేష్, యూసుఫ్, ధర్మరాజు, సత్యనారాయణాచారి, రత్నకుమారి, షాహీన్, విజయలక్ష్మి, కైసర్, మిర్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్క జాతర నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

- పెద్దపల్లి రూరల్ ఎస్సై బుద్దే మల్లేష్
- పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 26 అక్షరం న్యూస్;

సమ్మక్క సారక్క జాతర / మేడారం సందర్భంగా ఇంటికి తాళం వేసి వేరే ఊర్లకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి రూరల్ ఎస్సై బుద్దే మల్లేష్ సూచించారు. జాతర నిమిత్తం గ్రామాలు ఖాళీగా ఉండే అవకాశం ఉన్నందున, దొంగతనాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి మండలంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు పలు సూచనలు చేసినట్లు పేర్కొన్నారు. వేరే ఊరికి వెళ్లే వారు తమ విలువైన ఆభరణాలు, నగదు తదితర వస్తువులను బ్యాంకుల్లో భద్రపరచుకోవాలని లేదా వీలైనంతవరకు తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. అలాగే ప్రయాణానికి సంబంధించిన వివరాలను సమీప పోలీస్ స్టేషన్?లో ముందుగా తెలియజేయాలని కోరారు. కాలనీలు, గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా సంచరిస్తున్నట్లయితే వెంటనే డయల్ 100 కు లేదా 8712659486, 8712656507 నంబర్లకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. ప్రజల సహకారంతోనే నేరాలను నియంత్రించవచ్చని, అందరూ జాగ్రత్తలు పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్సై బుద్దే మల్లేష్ విజ్ఞప్తి చేశారు.

## మంచిర్యాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు: జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా /మంచిర్యాల /జనవరి 26 /అక్షరం న్యూస్

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల ప్రగతిని వివరించారు. అనంతరం విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించిన కలెక్టర్, ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఐదుగురు కులాంతర వివాహ జంటలకు ఒక్కొక్కరికి రూ. 2.50 లక్షల ఫిక్స్?డ్ డిపాజిట్ బాండ్లను పంపిణీ చేశారు. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా రాయితీపై 9 మంది రైతులకు పవర్ టిల్లర్లు, రోటవేటర్లు మరియు స్ప్రేయర్లను అందజేశారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, డీసీపీ భాస్కర్, అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ మరియు వివిధ శాఖల అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడి పూర్తి స్థాయిలో అమలుపర్చడమే జేబీపీ లక్ష్యం.

- జేబీపీ అధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.
- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్.





భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 26/అక్షరం న్యూస్ – భారత రాజ్యాంగాన్ని కాపాడి పూర్తి స్థాయిలో అమలుపర్చడమే జేబీపీ లక్ష్యమని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయం వద్ద, బస్టాండ్ సెంటర్, గాజులరాజంబస్తీ, మధురబస్తీ తదితర ప్రాంతాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా సకల జనులకు ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలతో పాటు అందరూ సమానమే అని18 సంవత్సరాలు నిండిన వయోజనులకు ఓటు హక్కు రాజ్యాంగం ద్వారా వచ్చిందని, భిన్న భాషలు, భిన్న ప్రాంతాలు,భిన్న సంస్కృతులు,భిన్న మతాలు ఉన్న భారతదేశాన్ని ఒక త్రాటి మీదికి తీసుకువచ్చిన ఘనత భారత రాజ్యాంగానిదని ప్రతీ ఇంట్లో రాజ్యాంగం ఉండాలని, ప్రతీ ఒక్కరూ రాజ్యాంగాన్ని చదవాలన్నారు. జేబీపీ జిల్లా కార్యాలయం నుండి పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం వరకు వరకు అంబేద్కర్ చిత్రపటంతో, రాజ్యాంగ పీఠికతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, నాగుల రవికుమార్, వినయ్, అల్లకొండ శరత్, రాజు, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో 100 మీటర్ల జాతీయ పతాకంతో భారీ ర్యాలీ



మంచిర్యాల జిల్లా /బెల్లంపల్లి /జనవరి 26 /అక్షరం న్యూస్

జనహిత సేవా సమితి ద్వితీయ వార్షికోత్సవం మరియు 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బెల్లంపల్లి పట్టణంలో సోమవారం 100 మీటర్ల భారీ త్రివర్ణ పతాకంతో విద్యార్థులు నిర్వహించిన ర్యాలీ విశేషంగా ఆకట్టుకుంది. పట్టణంలోని బజార్ ఏరియా జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల విద్యార్థులు పాత బస్టాండ్ నుండి కాంటా చౌరస్తా వరకు జెండాను చేతబూని భారీ ప్రదర్శన నిర్వహించారు. దేశభక్తి నినాదాలతో సాగిన ఈ ర్యాలీ పట్టణ ప్రజలను ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రఘు బాబు, ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ మండల ఒడ్డెర సంఘము అధ్యక్షులు గా ఓల్లెపు చందు నియామకం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్/జనవరి–26(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం లో నూతన మండల ఒడ్డెర సంఘము నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పల్లపు లక్ష్మణ్ అధ్యక్షతన ముస్తాబాద్ మండల అధ్యక్షుడిగా ఒల్లెపు చందు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఓల్లెపు చందు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం పాటుపడతానని కులం సమస్యలు ఏమి ఉన్నాగాని వెంటనే స్పందించి సమస్యలకు పరిష్కారం చేస్తానని. తన ఎన్నిక కు సహకరించిన వారికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులకు సన్మానము చేసారు. వచ్చే ఎన్నికల్లో ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికలలో ఇదే విధంగా పోటీ చేసి గెలవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దండుగుల నాంపల్లి జిల్లా ఉపాధ్యక్షులు గండికోట రాజు యాపకాయల సంతోష్ జిల్లా కార్యదర్శి శివరాత్రి అయిలయ్య నియోజకవర్గ ఇన్చార్జి కొడదల కొమురయ్య వడ్డెర సంఘం నాయకులు కులస్తులు పాల్గొన్నారు

## కృష్ణానగర్ 34వ డివిజన్?లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ**



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎన్టీపీసీ ఏరియా కృష్ణానగర్ 34వ డివిజన్?లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ 34వ డివిజన్ అధ్యక్షులు బొడిగే భరత్ గౌడ్ ఆధ్వర్యంలో దేశభక్తి వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. పరిసర ప్రాంతం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. కార్యక్రమంలో కూర మహేశ్వర్ రెడ్డి, కోరండ్ల జనార్ధన్ రెడ్డి, వొల్లాల సురేష్, సాగి శంకర్ రావు, మాచిడి మహేందర్, ప్రతాప్ రావు, వేణు మాధవ్ రెడ్డి, వాసు బాబు, కొలేటి వేణుగోపాల్, పడాల అశోక్, సంపత్ రావు, కీర్తి రాజేష్, సారిత, ఇలియాస్ భాయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు బొడిగే భరత్ గౌడ్ మాట్లాడుతూ,“గణతంత్ర దినోత్సవం మనకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను గుర్తు చేసే గొప్ప రోజు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనకు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ లభించింది. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ, సమాజ అభివృద్ధికి భాగస్వాములవ్వాలి” అని అన్నారు. అలాగే,“కృష్ణానగర్ 34వ డివిజన్ అభివృద్ధి మా ప్రధాన లక్ష్యం. మౌలిక సదుపాయాల కల్పన, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుంది. ఎన్టీపీసీ ఏరియాలో నివసిస్తున్న ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతాం” అని భరత్ గౌడ్ స్పష్టం చేశారు.

## నూతనపాలకవర్గానికి సన్మానించిన రెడ్డి సంఘం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి –26(అక్షరం న్యూస్

ముస్తాబాద్ మండలంలోని చీకోడ్ గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గాన్ని, సర్పంచ్ బొమ్మేన ఆంజనేయులు ఉపసర్పంచ్ రంజిత్, వార్డు సభ్యులను రెడ్డి సంఘం అధ్యక్ష, కార్యవర్గం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొమ్మేన ఆంజనేయులు ఘనతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, గ్రామంలో ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటానని, ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్పూర్తితో ముందుకు సాగాలి

**మంత్రి పొంగులేటి**





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 26 (అక్షరం న్యూస్)

ఖమ్మం : భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శవ ఆదర్శమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి మేధోకృషితోనే మన రాజ్యాంగం రూపుదిద్దుకుందని కొనియాడారు. ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత్ వర్ధిల్లుతుండటం గర్వకారణమని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవం

- **ఓదెలలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా.**





**ఓదెల/ పెద్దపల్లి జనవరి 26(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినారు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా 22 గ్రామాలలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో పెద్దపల్లి జూనియర్ సివిల్ జడ్జి ఎన్ మంజుల జాతీయ జెండాను ఎగరవేసినారు తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ ధీరజ్ కుమార్ జాతీయ జెండా ఎగరవేశారు అలాగే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అనిల్ రెడ్డి పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై దీకొండ రమేష్, మండల వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో భాస్కర్,ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం ఆవరణలో ఈవో బి సదయ్య,ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రధాన వైద్యాధికారి డాక్టర్ సాయబేజి ఖాన్ ,మండల విద్యా అధికారి కార్యాలయంలో ఎంఈఓ వై రమేష్ ఐకెపి కార్యాలయంలో ఏపీఎం సంపత్ ,ప్రెస్ క్లబ్ ఆవరణంలో ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, . ఓదెల పశు వుల ఆసుపత్రి ఆవరణలో పశు వైద్యాధికారి మల్లేశం ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో కాలేజీ ప్రిన్సిపాల్, మోడల్ స్కూల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, బీసీ హాస్టల్ ఆవరణలో హాస్టల్ వార్డెన్ ప్రవీణ్, కస్తూర్బా గాంధీ పాఠశాల ఆవరణలో ఎస్ఓ జ్యోతి తో పాటు వివిధ ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రైవేటు పాఠశాలలో ఓదెల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కనికిరెడ్డి సతీష్,అలాగే వివిధ గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయా గ్రామాల సర్పంచులు, వివిధ పార్టీల, వివిధ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేశారు ఈ సందర్భంగా తహసిల్దార్ విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ ప్రజలకు గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు ముఖ్యంగా మనకు రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు జనవరి 26 రాజ్యాంగాన్ని దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగం యొక్క ఉన్నత విలువలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అందరికీ 77వ గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య,అడ్వకేట్స్, ఆర్ ఐ లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు,ఏఎస్ఐ లు , ఆలయ కమిటీ డైరెక్టర్లు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు సింగిల్విండో డైరెక్టర్లు, పోలీస్ సిబ్బంది,వివిధ ప్రభుత్వ కార్యాలయం సిబ్బంది తోపాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అధికారులకు ఉత్తమ సేవా అవార్డులు

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జనవరి 26: గణతంత్ర దినోత్సవం సందర్భంగా రఘునాథపల్లి మండలం నుండి సిఐ ఎడవెల్లి

శ్రీనివాస్ రెడ్డితో పాటు మండలంలోని కంచనపల్లి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీనియర్ మేనేజర్ యు.ప్రవీణ్ కుమార్ ఉత్తమ సేవా అవార్డులకు ఎంపికయ్యారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డికి కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషాతో పాటు వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ చేతుల మీదుగా ప్రశంస పత్రం పురస్కారంను, కంచనపల్లి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా








# చెన్నూరులో మువ్వన్నెల రెపరెపలు జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి వివేక్ వెంకటస్వామి







మంచిర్యాల జిల్లా /చెన్నూర్ /జనవరి 26 /అక్షరం న్యూస్

మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్మిక, గనులు, ఉపాధి మరియు శిక్షణ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు.?ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారత రాజ్యాంగం దేశ ప్రజలందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛను కల్పించిందని, ఆ ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులు, యువత మరియు పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా సాగిన ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దాం..

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ, డీసీసీ ఆఫీస్ లో వేడుకలకు హాజరు**





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 26 (అక్షరం న్యూస్)

ఖమ్మం:రాజ్యాంగం ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం ప్రసాదించిందని, గొప్ప విలువలను కాపాడుకుంటూ.. భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దామని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా.. ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తూ ఆదర్శ పాలనను సాగిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో..: రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీలు కొండబాల కోటేశ్వరరావు, పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, సిటీ ప్రెసిడెంట్ దీపక్ చౌదరి, సీనియర్ నేత వడ్డెబోయిన నరసింహారావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ప్రతిభా రెడ్డి, టిపి సి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, నాయకులు శ్రీకళా రెడ్డి, హారికా నాయుడు, మియా భాయ్, లింగాల రవికుమార్, మాజీద్ పలువురు కార్పొరేటర్లు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇరుముడితో రవితేజ కొత్త మూవీ

మాస్ మహారాజ్ రవితేజ కెరీర్ గత కొన్నేళ్లుగా ఆశించిన స్థాయిలో సాగడం లేదు. వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ, ప్రేక్షకుల్లో ఆ సినిమాలు పూర్తి సంతృప్తిని కలిగించలేకపోయాయి. మాస్ ఇమేజ్‌కు కాస్త విరామం ఇచ్చి, క్లాస్ టచ్‌తో చేసిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' కూడా సంక్రాంతి బరిలో పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. దీంతో రవితేజ తదుపరి ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ క్రమంలోనే ఆయన దర్శకుడు శివ నిర్వాణతో చేతులు కలిపారు. ఈ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఇరుముడి'. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా నుంచి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. అయ్యప్ప స్వామి మాలధారణలో రవితేజ కనిపించిన లుక్ సోషల్ మీడియాలో మంచి స్పందన తెచ్చుకుంది. పోస్టర్ చూసిన వెంటనే ఒక డివోషనల్ ఫీల్, పాజిటివ్ వైబ్స్ కలుగుతున్నాయన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయ్యప్ప మాలధారణలో ఇరుముడికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యతను ఈ సినిమాలో ఎమోషనల్‌గా, డీప్‌గా చూపించబోతున్నారని సమాచారం. సెన్సిటివ్, క్లాస్ కథనాలతో పేరు తెచ్చుకున్న శివ నిర్వాణ ఈసారి డివోషనల్ టచ్‌తో కథను తెరకెక్కిస్తుండటంతో అంచనాలు మరింత పెరిగాయి. మాస్‌కు భిన్నంగా, కంటెంట్ ఓరియెంటెడ్ సినిమా ద్వారా రవితేజ కొత్త ఇమేజ్‌ను ఆవిష్కరించబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రానికి జీ.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. 'ఇరుముడి' రవితేజ కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ అవుతుందా అన్నది అభిమానుల్లోనూ ఆసక్తి పెరుగుతోంది.

# జాతీయ జెండా ఆవిష్కరించిన కాపుకృష్ణ

- **ఎందరో త్యాగదనుల పోరాట ఫలితమే స్వతంత్రం.**
- **భారతదేశ నిర్మాణంలో రాజ్యాంగం పాత్ర కీలకం.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 26/అక్షరం న్యూస్ –

రామవరం టిబిజికెఎస్ ఆఫీసులో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. . కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కాపుకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ మాట్లాడుతూ.. ఎందరో త్యాగదనుల పోరాట ఫలితంగానే భారతదేశానికి స్వతంత్రం వచ్చిందన్నారు. వచ్చిన స్వతంత్ర భారతదేశన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవడం కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు.. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి దేశానికి అందించారని కొనియాడారు. గొప్ప రాజ్యాంగము అమల్లోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మయిన్, ఈశ్వరయ్య, సూరిబాబు, గౌస్, తుంగ రాజు, గడప రాజయ్య, పెంట్రాజ్, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, తిరుపతి, రాజేష్, రాజేందర్, పూర్ణ, రాజేష్, చందు, టార్జన్ పాల్గొన్నారు.

# ఏదులాపురం మున్సిపాలిటీని రోల్ మోడల్‌గా తీర్చుదిద్దుతా మంత్రి పొంగులేటి




- **రూ. 2.5 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**
- **గత ప్రభుత్వం కమీషన్ల కోసమే కాళేశ్వరం కట్టింది..**
- **అర్హులైన ప్రతి పేదవానికీ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 26 (అక్షరం న్యూస్)

ఏదులాపురం : రాబోయే రోజుల్లో ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన (రోల్ మోడల్) మున్సిపాలిటీగా తీర్చుదిద్దడమే తన లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో సుమారు రూ. 2.5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సి.సి. రోడ్లు, డ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.నిధుల వరద.. అభివృద్ధి బాధ్యత నాదే..ఈ



పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి కోట నారాయణపురంలో రూ. 22.6 లక్షలతో సి.సి. డ్రైను నిర్మాణానికి, ఎస్సీ బీసీ కాలనీలో రూ. 72 లక్షల వ్యయంతో అంతర్గత సి.సి. రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే గుదిమళ్ళలో రూ. 44.55 లక్షలతో, ఇందిరమ్మ కాలనీ-1లో రూ. 75.85 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. వీటితో పాటు నంద్యాతండాలో రూ. 26.55 లక్షల వ్యయంతో డ్రైన్లు, జంగాల కాలనీలో రూ. 14.10 లక్షలతో సి.సి. రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే పూర్తి బాధ్యతను తాను తీసుకుంటున్నట్లు ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.కమీషన్ల కోసమే గత ప్రభుత్వం ఆరాటం..ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన సభల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మంత్రి ఘాటు విమర్శలు చేశారు. "కాళేశ్వరం ప్రాజెక్టు కడితే లక్షల కోట్ల కమీషన్లు వస్తాయనే ఆశతోనే గత పాలకులు దానిపై దృష్టి పెట్టారు. కానీ పేదలకు ఇళ్లు కడితే కమీషన్లు రావనే సాకుతో ఆ పథకాన్ని పూర్తిగా విస్మరించారు" అని మండిపడ్డారు. పేదవారి కష్టం తెలిసిన ప్రభుత్వం తమదని, అందుకే అర్హులైన ప్రతి పేదవానికీ ఇళ్లతో పాటు ఇళ్ల స్థలాలు కూడా ఇస్తామని ప్రకటించారు.రైతు సంక్షేమానికి పెద్దపీట..సంక్షేమ పథకాల అమలులో ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు కింద రూ. 10 వేలు మాత్రమే ఇస్తే, తమ ప్రభుత్వం రైతు భరోసా కింద రూ. 12 వేలు అందిస్తూ రైతులకు అండగా నిలుస్తోందని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా ప్రజల దీవెనలు తమ ప్రభుత్వంపై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో 77వ గణతంత్ర దినోత్సవం

### అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు




మంచిర్యాల జిల్లా /బెల్లంపల్లి /జనవరి 26 /అక్షరం న్యూస్ –

బెల్లంపల్లి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్?లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత ఉత్సాహంగా జరిగాయి. ముందుగా పాఠశాల డైరెక్టర్ ఈ. రవిప్రసాద్ మరియు ప్రిన్సిపాల్ రాజా రమేష్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు దేశ స్వాతంత్ర్య సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులర్పించారు.?అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థులచే దేశభక్తిని చాటేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు డైరెక్టర్, ప్రిన్సిపాల్ కలిసి బహుమతులను అందజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దాం

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే
- క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 26/ వైరా (అక్షరం న్యూస్)

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు రాజ్యాంగం ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం ప్రసాదించిందని, గొప్ప విలువలను కాపాడుకుంటూ.. భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దామని ఆయన అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తూ ఆదర్శ పాలనను సాగిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి కట్ల రంగన్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు. మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్. మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు పమ్మి అశోక్. పొదిల హరినాథ్. ఎడ్లపల్లి వీరయ్య. పనితీ సైదులు మాజీ కౌన్సిలర్ బత్తుల గీత గుడిపూడి సురేష్ మాజి జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీకే రత్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట ప్రసాద్. ఎస్సై పుప్పాల రామారావు. ఎస్సై పవన్ కుమార్. వీరంశెట్టి సీతారాములు. పనితి శ్రీను. సయ్యద్ అన్వర్ కొప్పు రావూరి శబరి రేచర్ల నాగేశ్వరరావు. భూక్య బిక్య ,పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చాకుంటలో ప్రత్యేక గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**అనంతరం వివిధ కార్యక్రమములకు హాజరైన ఎమ్మెల్యే**



చొప్పదండి /కరీంనగర్, జనవరి 26( అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలంలోని చాకుంట గ్రామంలో జరిగిన ప్రత్యేక గ్రామసభకు ముఖ్య అతిథిగా హాజరై, పాలకవర్గం గ్రామ ప్రజల సమక్షంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా కొనసాగించాలని రాష్ట్ర పరిశీలకులు నమిండ్ల శ్రీనివాస్, గౌస్ ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా తీర్మానం చేయించి చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆమోదింప చేశారు. అనంతరం చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో చొప్పదండి , రామడుగు, గంగాధర మండలాల రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమములలో మండలంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహోన్నత వ్యక్తుల ఆశయాలను కొనసాగించాలి



**బిజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి**

చొప్పదండి/ కరీంనగర్,జనవరి 26 (అక్షరం న్యూస్ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహోన్నత వ్యక్తుల ఆశయాలను కొనసాగించాలి అని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చొప్పదండి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు బత్తిని సంపత్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం వచ్చిందని, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల ప్రజలు అన్ని రకాల లబ్ది పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సాంబయ్య, మాచర్ల సౌజన్యబివినయ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్, వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, మాజీ కౌన్సిలర్లు కొత్తూరు మహేష్, మాదురీ శ్రీనివాస్, నలుమచు రామకృష్ణ, లోక రాజేశ్వర్ రెడ్డి, ఎం డి అజ్జు, సీపెల్లి గంగయ్య, గండి జీవన్, గోవులకొండ శ్రీనివాస్, అమరగొండ తిరుపతి, మంద నర్సయ్య, మావురపు మహేష్, పెదెల్లి అనీల్, పొరండ్ల నితీష్, రాజరమేష్ తదితరులు పాల్గొన్నారు.

ని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి మేధోకృషితోనే మన రాజ్యాంగం రూపుదిద్దుకుందని కొనియాడారు. ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత్ వర్ధిల్లుతుండటం గర్వకారణమని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.సీనియర్ మేనేజర్ యు.ప్రవీణ్ కుమార్ కు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా చేతుల మీదుగా సోమ వారం ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్, డిఆర్డీవో వసంత తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన 3వ వార్డు మాజీ కౌన్సిలర్ మహేషుని సంధ్య



చొప్పదండి /కరీంనగర్,జనవరి 26 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మున్సిపాలిటీ 3 వ వార్డు మాజీ కౌన్సిలర్ మహేశుని సంధ్య సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీలో చేరారు.చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన మహేశుని సంధ్య , వారి భర్త బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మహేశుని మల్లేశం లు కాంగ్రెస్ పార్టీలో చేరగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారిని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఎగరవేసిన సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 26(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగరవేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు అందించారు ఈ సందర్భంగా సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజలకు అధికారులకు విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు 77వ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ మనమంతా ఎంతో గర్వంగా జరుపుకునేది రిపబ్లిక్ డే అని అన్నారు 1950 జనవరి 26 న మన దేశానికి రాజ్యాంగం అమలులోకి వచ్చిందని ఈ రాజ్యాంగం మనకు హక్కులు బాధ్యతలు సమానత్వం నేర్పిందని మన దేశ. భాషలు మతాలు వేరైనా ఒకే దేశము ఒకే భావం అనే ఐక్యతను చూపిస్తుందని అన్నారు మన స్వేచ్ఛ కోసం పోరాడిన ఎందరో మహానుభావులు ఈరోజు మనం అందరం ఆ మహానుభావులను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ గ్రామ కార్యదర్శి పాలకవర్గం పాల్గొన్నారు

## చొప్పదండిలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



చొప్పదండి /కరీంనగర్,జనవరి 26( అక్షరం న్యూస్ )

77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చొప్పదండి లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆవిష్కరణ చేశారు. అలాగే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయములో కూడా గణతంత్ర దినోత్సవములో పాల్గొని జెండా ఎగుర వేశారు.తదనంతరం మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నిజనపురం చందు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు మార్కెట్ కమిటీ డైరెక్టర్స్,గ్రామ శాఖ అధ్యక్షులు,మహిళా నాయకులు కార్యకర్తలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 26 (అక్షరం న్యూస్)

77వ భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు





తెలిపారు. అంతకుముందు కలెక్టర్, క్యాంపు కార్యాలయంలోని మహాత్మాగాంధి విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## 127 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**వివిధ మండలాలకు చెందిన వారికి రూ.35లక్షల మేరకు లబ్ధి**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 26 (అక్షరం న్యూస్)

ఖమ్మం: ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేద, మధ్యతరగతి ప్రజలను ఆదుకునేందుకు.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రాష్ట్ర ప్రభుత్వం 127 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను మంజూరు చేసింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల తన క్యాంప్ కార్యాలయంలో ఎంపీ రఘురాంరెడ్డి వీటిని పంపిణీ చేశారు. తద్వారా వివిధ మండలాలకు చెందిన వారికి మొత్తం రూ. 35 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం జాప్యానికి తావు లేకుండా సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేస్తోందని తెలిపారు. ఇప్పటికే వేలాది మంది లబ్ధి పొందారని, అర్హులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో..: రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కమర్తపు మురళి, కొప్పుల చంద్రశేఖర్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.



## బీ ఆర్ ఎస్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-26(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల కేంద్రంలో బీ ఆర్ ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను బీ ఆర్ ఎస్ ముస్తాబాద్ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు.ఆవిష్కరించారు అనంతరం మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ రాజ్యాంగం అందించిన హక్కులు స్వేచ్ఛ మానవాత్వాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడు బాధ్యత అని అన్నారు సమాజంలో ఐక్యత సోదర భావం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని అన్నారు. భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి పునాది అని తెలిపారు. స్వతంత్రం కోసం పోరాడిన మహానీయుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారుఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, మాజీ జడ్పీ కోప్షన్ మెంబర్ సర్వర్ పాషా, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగాని మనోహర్,చెవుల మల్లేశం, ఆనంద్ రావు,యుత్ అధ్యక్షులు శీలం స్వామి, బీ ఆర్ ఎస్ వి మండలం అధ్యక్షుడు ఎండీ నవాజ్, మాజీ కో అప్షన్ మెంబర్ అన్వర్, శివ కేశవ ఆలయ చైర్మన్ మీడిదొడ్డి శరయ్య, మహిళా నాయకురాళ్లు మెంగని బాల్ లక్ష్మి, మెంగని స్వర్ణ లత, తాళ్ల రాజు, కోడె శ్రీనివాస్, పల్లె సత్యం, జలా బిక్షపతి, ఎండీ జాహింగిర్, ఎల్లం గణేష్, దొరగోళ్ల బాలయ్య, బాలయ్య బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దాపూర్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





రాజన్న సిరిసిల్ల, జనవరి -26 (అక్షరం న్యూస్):

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సర్దాపూర్, జగ్గరావుపల్లి పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో వేడుకలను నిర్వహించి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సంస్కృతిక కార్యక్రమాలతో పలువురిని అలరించారు. ఈ వేడుకలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు బహుమతులను డాక్టర్ ఎర్రోజు సంతోష్ కుమార్ అందజేశారు. వీటితోపాటు పాఠశాలకు బీరువాను అందించగా, కాయతి మహేందర్ తన వంతు సాయంగా ప్రతి సంవత్సరం బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం అనంతరం దాతలను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంభీరావుపేట ప్రశాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏఎంసీ చైర్మన్ ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిద్దిక్ నగర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



### ప్రభుత్వ పాఠశాలకు టీవీని అందజేసిన ఆంజనేయులు సగర

శేరిలింగంపల్లి జనవరి 26 క్రైమ్ ప్రతినిధి అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని సిద్ధిక్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు స్థానిక నాయకుడు ఆంజనేయులు సగర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థుల ఆన్ లైన్ క్లాసులకు ఉపయోగపడే విధంగా సిద్ధిక్ నగర్ ప్రభుత్వ పాఠశాలకు టీవీని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రదోపాధ్యాయురాలు బాలమణి, ఉపాద్యాయులు రవీందర్, రజిని, మాధవి, రంగనాథ్, స్థానిక నాయకులు చందు, దిలీప్, గాలిరెడ్డి, కర్నూల్ రాజు తదితరులు పాల్గొన్నారు.




# గుంజ నగేష్ నల్లగండ్ల డివిజన్ కార్పొరేటర్ గా పోటీకి సిద్ధం..!







- మెండుగా ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ, ఎంబీసీ చైర్మన్ జేర్పేట్ జైపాల్ ఆశీర్వాదం.
- కేశవ్ నగర్ బస్తీ అధ్యక్షుడిగా మెరుగైన సేవలు అందించాను..

శేరిలింగంపల్లి జనవరి 26 క్రైమ్ ప్రతినిధి: శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో కొత్తగా ఏర్పడిన డివిజన్ల పునర్విభజన నేపథ్యంలో నల్లగండ్ల డివిజన్ ఐటీ క్యారిడారుకు, సమీపంలో ఉన్న నేపథ్యంలో అందరికీ సుపరిచితుడుగా ఉంటూ గత 45 సంవత్సరాల నుండి కేశవ నగర్ లో స్థిరపడి ప్రజల మన్ననలు చురగొన్న వ్యక్తి గుంజ నగేష్. అటు అధిష్టానంతో స్థానిక ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీతో, ఎంబీసీ చైర్మన్ జేర్పేట్ జైపాల్ లతో సన్నిహిత సంబంధాలు, వారు ఆదేశించిన పలు పనులకు శిరసా వంచి పని చేస్తున్నానని నగేష్ అన్నారు. ఇటు పార్టీ క్యాడర్ తో, కార్యకర్తలతో, నాయకులతో తన్సంబంధాలు కొనసాగిస్తూనే ప్రజలకు కాలనీవాసులకు మౌలిక వసతులు కల్పించడంలో తన సొంత ఖర్చుతో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆశీర్వాదంతో ప్రజలకు చేరువగా ఉంటున్నారు.ఒక సాదా సీదా కుటుంబం నుంచి వచ్చి.! ఒక సాదా సీదా కుటుంబం నుంచి వచ్చి కేశవ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా గౌలిదొడ్డి, ఎన్టీఆర్ నగర్, నల్లగండ్ల, గోపనపల్లి, ముప్ప తాండ తదితర బస్తీలలో తనకున్న ముద్ర వేసుకున్నాడు. స్థానికంగా ఉండి కాలనీలలో, బస్తీలలో అందరితో సఖ్యతతో ఉండి వచ్చే కార్పొరేటర్ ఎలక్షన్లలో నల్లగండ్ల డివిజన్ నుంచి తప్పక పోటీ చేసి ఘన విజయం సాధించే దిశగా ముందుకు వెళ్తానని నగేష్ అన్నారు.

కష్టపడి ఎదిగిన వ్యక్తిగా...! ఒక బీసీ బిడ్డగా వడ్డెర సంఘానికి ఎన్నో సేవలు చేశానని, ఇప్పటికీ కుల సంఘాలను ఎంతో గౌరవిస్తూ అన్నా అంటే నేనున్నా అని ఒక భరోసాగా నిలుస్తున్న నేస్తం గుంజ నగేష్. కరోనా కష్టకాలంలో.. ఎంతోమందికి అన్నదానం, నిత్యవసర సరుకులు పంపిణీ చేసి కఠినమైన పరిస్థితుల్లో ప్రజలకు అండగా ఉన్న. ఇప్పటికీ, ఎప్పటికీ ప్రతి వ్యక్తిని గౌరవించే ధోరణి నాలో ఉందని దృఢ సంకల్పంతో నమ్ముతున్నాను. నల్లగండ్ల డివిజన్ నుంచి పార్టీ పెద్దలు, అధిష్టానం నన్ను ఆశీర్వదించి బరిలో దింపితే భారీ మెజార్టీతో గెలుస్తాను అని ధీమా వ్యక్తం చేస్తున్నాను. కుల సంఘాలను కలుపుకొని ముందుకు సాగుతా.. ఈమధ్య బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సంఘాలు అనేకం ఏర్పడ్డాయి వారితో కూడా నేను కలిసి మెలిసి ఉన్నాను. వారు కూడా నన్ను ఆశీర్వదిస్తున్నారు. నల్లగండ్ల డివిజన్లో కష్టాన్ని నమ్ముకుని ఎంతోమంది నివసిస్తున్నారు.నల్లగండ్ల డివిజన్లో కష్టాన్ని నమ్ముకుని ఎంతోమంది నివసిస్తున్నారు. వారికి నేను భరోసాగా ఉండి వారి బాగోవులకు భంగం కలగకుండా నిత్యం వారి మధ్యలోనే ఉంటాను అని నగేష్ అన్నారు. ఇప్పటికే నల్లగండ్ల డివిజన్లో కాలనీలలో, బస్తీలలో, ప్రజాసంఘాలతో, అసోసియేషన్లతో, ఉద్యోగులతో, ప్రజాప్రతినిధులతో వారి ఆశీర్వాదం కోసం ప్రతిరోజు నల్లగండ్ల డివిజన్ నగేష్ చుట్టేస్తున్నాడు. ఒక సామర్థ్యమైన నాయకుడు ప్రజా సమస్యలపై అవగాహన ఉండి, ప్రజలకు మౌలిక వసతులపై పూర్తి విశ్వాసం కల్పించే విధంగా మంచినీరు, డ్రైనేజీ, రోడ్లు, బస్తీ దావకాన, రవాణా వ్యవస్థ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ప్రజలకు భరోసానిస్తున్న నగేష్.నల్లగండ్ల డివిజన్ పార్టీ టికెట్ వస్తుందని నమ్ముతున్నాను.నేను గత కొన్ని సంవత్సరాలుగా పార్టీలో నిబద్ధతతో పనిచేస్తున్నాను, పార్టీ ఆదేశించి నాకు టికెట్ ఇస్తే అధిక మెజార్టీతో నల్లగండ్ల డివిజన్ లో గెలుపు తథ్యం. ఇప్పటికే పలు కాలనీలలో, బస్తీలలో యువజన సంఘాలు, మహిళా సంఘాలు, అసోసియేషన్ నాయకులు, పూర్వ మిత్రులు, కుల సంఘాలు పూర్తి విశ్వాసంతో నన్ను ఆశీర్వదిస్తున్నారు. విజయం అంచున పయనిస్తున్న నన్ను ప్రజలు ఎప్పటికీ ఆదరిస్తారని ఆశిస్తున్నానని నగేష్ అన్నారు.విద్య సామాజిక నైపుణ్యతను పెంచుతుంది.

ప్రతి విద్యా సంవత్సరం స్కూళ్లలో విద్యార్థులకు పుస్తకాలు వారికి సంబంధించిన పెన్నులు, పెన్సిళ్లు, స్టేషనరీ ప్రతి స్కూల్లో పంచడం జరుగుతుందని విద్యార్థులు తమ నైపుణ్యాన్ని విద్యలో చూపించాలని నగేష్ అన్నారు. విద్యార్థుల గురించి పలు సూచనలు చేసిన నగేష్.విద్య అంటే పరిజ్ఞానాన్ని, నైపుణ్యాలను, నైతిక విలువలను పెంపొందించే ప్రక్రియ. ఇది మానవునిలో దాగివున్న అంతర-జ్ఞానాన్ని వెలికితీసి, వ్యక్తిగత, సామాజిక వికాసానికి, మంచి ఉద్యోగ అవకాశాలకు, ఆర్థిక స్వతంత్రతకు దారిచూపుతుంది.

విద్య కేవలం సమాచారం నింపడం కాకుండా, జీవితాన్ని లోతుగా అర్థం చేసుకునే సామర్థ్యాన్ని కలిగిస్తుంది. విద్య మనిషికి జ్ఞానాన్ని ఇచ్చే శక్తివంతమైన సాధనం, ఇది భవిష్యత్తును వెలుగులోకి తీసుకురావడంలో సహాయపడుతుంది.నైపుణ్యాల అభ్యాసన: ఇది నిర్దిష్ట నైపుణ్యాలను నేర్పి, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా మారడానికి నైతిక విలువలను పెంపొందిస్తుంది. మనిషి తన అత్యున్నత సామర్థ్యాన్ని చేరుకోవడానికి జీవితం యొక్క లోతుపాతులను అర్థం చేసుకోవడానికి ఉపయోగపడే సాధనం. మంచి విద్య వల్ల ఉద్యోగ అవకాశాలు మెరుగుపడి, ఆర్థిక స్వాతంత్ర్యం లభిస్తుంది. నేటి విద్యా విధానం పిల్లల మనస్సును కేవలం సమాచారంతో నింపేయడం కాదు, సునిశిత అవగాహనా సామర్థ్యాన్ని కలిగించడం పరిశోధన, పరిశీలన, అభ్యాసన ద్వారా జ్ఞానాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

విద్య యొక్క మౌలిక పరమార్థం జ్ఞానాన్ని పెంపొందించడం, తద్వారా మంచి నిర్ణయాలు తీసుకునే శక్తిని, సమాజంలో గౌరవాన్ని పొందడం ప్రధాన అంశమని గుంజ నగేష్ అన్నారు.

## ఏ బ్లాక్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుక



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 26 అక్షరం న్యూస్:

రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని ఏ బ్లాక్ లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒకటవ వార్డ్ సభ్యులు పందుల సోమ్ శంకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగ భారత రాజ్యాంగం అని మన దేశానికి గణతంత్ర దేశంగా ప్రకటించిన రోజు ఈ రోజు అని పేర్కొన్నారు. ఈ రాజ్యాంగ స్ఫూర్తిని గుర్తుంచుకొని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రం శంకర్, చింతం మహేందర్, నామని నాగేష్, చింతం కిరణ్ కుమార్, అడ్డూరి శివప్రసాద్, దుమ్మటి కిరణ్ కుమార్, పందుల రాము, మొల్లు రాజు, అరుణ్, చరణ్, అంకుష్, సది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి ప్రతీకగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- పలు చోట్ల ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు .
- పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు..



భద్రాద్రి కొత్తగూడెం/ జిల్లా జనవరి 26 (అక్షరం న్యూస్)

గణతంత్ర దినోత్సవం భారతదేశ ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. స్వాతంత్ర సమరయోధుల పోరాట ఫలితంగా ప్రపంచంలోనే భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థగా, ప్రజలే పాలకులుగా మారిన దేశంగా నిలిచిందని అభిప్రాయపడ్డారు. సోమవారం కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో పలు చోట్ల జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణ వేడుకల్లో డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, డీసీసీ అబ్జర్వర్ యూసుఫ్ భాయ్ లతో కలిసి పాల్గొన్న ఆయన గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. భారత రాజ్యాంగం అమలైన రోజుతోపాటు ప్రజాస్వామ్యం, న్యాయం, స్వేచ్ఛ, ఐక్యత, యువత ప్రేరణ, జాతీయ గర్వం వంటి ఎన్నో అంశాలను గణతంత్ర దినోత్సవం ప్రతిబింబిస్తుందని చెప్పారు. మన గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థలో హక్కులతోపాటు బాధ్యతలు కూడా ఉంటాయనే విషయాన్ని అన్ని వర్గాల ప్రజలు గ్రహించాలని కోరారు. గణతంత్ర దినోత్సవం రోజున భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు, స్వాతంత్ర సమరయోధుల సేవలను స్మరించుకొని వారు చూపిన మార్గంలో పయనించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, కొత్వాల.శ్రీనివాసరావు, టీపీసీసీ సభ్యులు జెబి శౌరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ ఓబీసీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు అనుబంధ విభాగాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609